
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు
'ప్రజాభూమి'
విజయదశమి శుభాకాంక్షలు

**సెలవు**

విజయదశమి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

-ఎడిటర్











Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు
'ప్రజాభూమి'
విజయదశమి శుభాకాంక్షలు

**సెలవు**

విజయదశమి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

-ఎడిటర్

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:232 | గురువారం | అక్టోబరు 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.232 | Thursday | 02 October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## మహిషాసురమర్దినిగా కనకదుర్గమ్మ

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తొమ్మిదో రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దినిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు క్యూలైన్లలో వేచి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.శరన్నవరాత్రులలో తొమ్మిదవ రోజు మహార్నవమి మహా పర్వదినం. అందుకే అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా దర్శనమిస్తారు. సింహవాహిని అయిన అమ్మవారు లోక కంటకుడైన మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించి లోకాలను కాపాడింది. అనంతరం అదే స్వరూపంతో అమ్మ కీలాద్రిపై స్వయంభువుగా వెలసింది. నవమి రోజు అమ్మవారు రాక్షస సంహారం చేసినందున ఈ రోజు మహార్నవమిగా వ్యవహరిస్తారు.

# ఏపీలో ప్రతీ నెలా పెన్షన్ పండుగే

- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చాం
- తుగ్లక్ పాలన పోయింది-ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- నవంబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడతాం
- కరెంటు చార్జీలు పెంచం-చార్జీలు తగ్గించే దిశగా చర్యలు చేపడతాం
- ప్రపంచస్థాయి కంపెనీలకు కేంద్రంగా విశాఖను తయారుచేస్తాం
- రూ. 2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం



ప్రజాభూమిప్రతినిధి,గజపతినగరం, దత్తి: ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతి నియోజకవర్గం దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటి కి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేటితో కలిపి 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మనదే. రాష్ట్రవ్యాప్తంగా 50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకువెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.పేదలకు న్యాయం



చేయడమే ధ్యేయంగత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే కట్ చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

మిగతా 2లో



## ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ 3శాతం పెంచిన కేంద్రం

ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డిఎ)ని 3శాతం పెంచేందుకు ప్రభుత్వం ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మధ్యాహ్నం తెలిపారు. పండగ సీజన్ కావడంతో ఈ నెలలో డిఎ పెంపు వుండవచ్చని ముందుగానే అంచనా వేశామని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది డిఎ పెంపు ఇది రెండవసారి. మార్చిలో రెండు శాతం పెంపు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత పెంపుతో డిఎ చెల్లింపులు ప్రాథమిక వేతనంలో 53శాతం నుండి 55 శాతానికి చేరుకున్నాయి.

2లో



## విజయవాడ పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్‌గా జి. సురేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: విజయవాడలోని పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్‌గా జి సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్‌జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన సురేష్ కుమార్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఐదు సవంత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించారు. గతంలో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగ అధిపతిగా, హైదరాబాద్ డిపిఆర్ డిఫెన్స్ ప్రజా సంబంధాల అధికారిగా, ఢిల్లీ ఇ ఎమ్ ఎమ్ సి లో సహాయ సంచాలకులుగా పనిచేశారు. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, మరియు డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని సురేష్ కుమార్ తెలియజేశారు .

## పసిపిల్లల ప్రాణం తీసిన దగ్గుమందు


## కిడ్నీ ఫెయిల్యూర్‌రై ఆరుగురు చిన్నారులు మృతి



భోపాల్ : కిడ్నీ ఫెయిలవడంతో మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో గత 15 రోజుల్లో ఆరుగురు చిన్నా రులు మరణించినట్లు అధికారులు బుధవారం పేర్కొన్నారు. విషపూరిత డైఇథలీన్ గ్లైకోల్ కలిసిన దగ్గు సిరప్ కారణంగా వారు మరణించి ఉంటారని వైద్యులు అనుమానిస్తున్నారు.వివరాల ప్రకారం.. ఐదేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న చిన్నారులు మొదట జలుబు, తేలికపాటి జ్వరంతో బాధపడుతుండటంతో.. కుటుంబసభ్యులు వారిని వైద్యుల దగ్గరకు తీసుకువెళ్లారు. స్థానిక వైద్యులు దగ్గు సిరప్ సహా కొన్ని మందులను సూచించారు. జ్వరం తగ్గి కోలుకున్నప్పటికీ.. కొద్దిరోజుల్లోనే లక్షణాలు తిరగబెట్టాయని, మూత్రం నిలిచిపోయిందని తల్లిదండ్రులు తెలిపారు. కిడ్నీ ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు అత్యవసర చికిత్స కోసం మహారాష్ట్రలోని నాగ్‌పూర్ తరలించారు. చికిత్స పొందుతూ ముగ్గురు చిన్నారులు మరణించారు. కిడ్నీ బయాప్సీలో డైఇథలీన్ గ్లైకాల్ విషపూరత రసాయన పదార్థం ఉన్నట్లు గుర్తించారు.

మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు



వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

2లో




## అమెరికా ప్రభుత్వం షట్ డౌన్

వాషింగ్టన్ : అధ్యక్షుడు ట్రంప్ చర్యలు, నిధుల కొరత కారణంగా అమెరికా ప్రభుత్వం తాత్కాలికంగా మూతపడింది. ఈ ప్రక్రియ బుధవారం ఉదయం నుంచే ప్రారంభమైంది. మంగళవారం అర్ధరాత్రి దాకా కీలకమైన నిధుల బిల్లుల విషయంలో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల మధ్య పొంతన కుదరకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. గతంలో అమెరికాలో 2018-19లో రికార్డుస్థాయిలో 35 రోజులపాటు షట్‌డౌన్ కొనసాగింది. ప్రభుత్వం నడవడానికి అవసరమైన నిధులు కాంగ్రెస్ ద్వారా ఆమోదించాలి. ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభిస్తుంది. ఈ సంవత్సరం ప్రభుత్వాన్ని నడపడానికి రిపబ్లికన్లు 15వ తాత్కాలిక నిధుల బిల్లును సెనేట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో ఆరోగ్య బీమా, సబ్సిడీలను పొడగింపుంచాలని డెమోక్రాట్లు డిమాండ్ చేశారు. నవంబర్ 21 వరకు ఖర్చు చేసే ప్రభుత్వ నిధులకు డెమోక్రాట్లు అడ్డుకోవడంతో

మిగతా 2లో

## దసరా ... విజయవాడ దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ



8లో

## జిఎస్టి తగ్గింపుతో ప్రజారోగ్యంపై వ్యయంలో రూ.1,000 కోట్లు ఆదా!: మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: జీఎస్టీ పన్నుల తగ్గింపుతో రాష్ట్ర ఆరోగ్య రంగంలో సుమారు రూ.1,000 కోట్లు వరకు ఆదా కానుంది. ప్రాణధార మందులపై తగ్గించిన పన్నుతో ప్రజలు నేరుగా కొనుగోలుచేసే మందులు, సర్జికల్స్పై రూ.716 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగే కొనుగోళ్లలో రూ.250 కోట్లు వరకు వ్యయం తగ్గుతుందని అంచనా వేస్తున్న ట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన కొనుగోళ్ల ఆధారంగా ఇకపై సుమారు రూ.1,000 కోట్లు వరకు ప్రజారోగ్యంపై భారం తగ్గుతుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఓ పత్రికా ప్రకటన విడుదలచేశారు 'గత నెల 21వ తేదీ వరకు 12%, 5% చొప్పున మందులపై జీఎస్టీ ఉండేది 12% కేటగిరిలోనే 99% మందులు ఉన్నాయి. 12% పన్నును 5%కు కేంద్రం తగ్గించింది. దీనివల్ల ప్రస్తుత మందులపై 7% వరకు పన్ను తగ్గింది. క్యాన్సర్, ఇతర అరుదైన కేటగిరిలో ఉన్న 33 రకాల మందులపై 12% వరకు ఉన్న పన్నును కేంద్రం పూర్తిగా తొలగించింది. దీనివల్ల ప్రజారోగ్యానికి భారీ ఊరట లభించింది' అని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలో 35,000 మందుల దుకాణాలు"రాష్ట్రంలో సుమారు 35 వేల వరకు మందుల దుకాణాలు, 5 వేల వరకు టోకు వర్తక సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 11,250 కోట్ల విలువైన మందులు, సర్జికల్స్ విక్రయాలు జరిగాయి. దీని ప్రకారం రూ.1,350 కోట్లు వరకు పన్నుల భారం ప్రజలపై పడినట్లు రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా విభాగం తెలిపింది. ఇకపై ప్రజలు నేరుగా మందుల కొనుగోలు చేయడంపై పడే జీఎస్టీ భారంలో రూ.703 కోట్ల వరకు ఆర్థిక భారం తగ్గింది. ఇవి కాకుండా క్యాన్సర్, ఇతర అరుదైన మందుల కొనుగోళ్లు రాష్ట్రంలో రూ.112 కోట్ల వరకు ఉంటుందని అంచనా వీటిపై 12% పన్ను పూర్తిగా తొలగించినందున సుమారు రూ.13 కోట్ల వరకు బాధితులకు ఉపశమనం లభిస్తుందని అంచనా. సదరు సంస్థలు ఖరారుచేసే ఎంఆర్పీల్లోనే జీఎస్టీ ఇమిడి ఉంది. తాజాగా 12% జీఎస్టీని 5%కు తగ్గించినందున ఎంఆర్పీ ధర 6% నుంచి 7% వరకు తగ్గిందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# తప్పుడు కేసులతో భయపెట్టాలనుకోవడం అవివేకం

- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి

- టీడీపీ కక్షసాధింపులకు బెదిరే ప్రసక్తే లేదు
- నాపైన కేసులు బనాయించడం ద్వారా వారు సాధించిందేమీ లేదు
- టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా తప్పుడు కేసులు పెట్టడం మామూ లే
- జైలులో కూడా తీవ్రవాదిని చూసినట్లుగా చూశారు
- సాధారణ ఖైదీలకు ఇచ్చే వసతులు కూడా నిరాకరించారు
- కోర్ట్ తీర్పు తరువాతే నాకు సౌకర్యాలు కల్పించారు
- కష్ట సమయంలో మాజీ సీఎం వైయస్ జగన్, పార్టీ శ్రేణులు అండగా నిలిచాయి
- వారందరికీ కృతజ్ఞతలు
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే కూటమి సర్కార్ తప్పుడు కేసులు
- ఈ కుట్రలను న్యాయపరంగానే ఎదుర్కొంటాం



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి: కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై బనాయిస్తున్న అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని వైయస్ఆ ర్‌సీపీ లోక్సభాపక్ష నేత పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2లో

# వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం.. అదే ఆర్ఎస్ఎస్ మార్గం

- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే సంస్థ అని కొనియాడిన ప్రధాని
- 'నేను' నుంచి 'మనం' వైపు నడిపించే స్ఫూర్తిదాయక సంస్థగా అభివర్ణన
- సంఘ్ పై ఎన్నో కుట్రలు జరిగినా ఎదుర్కొని నిలబడిందని వ్యాఖ్య
- వ్యక్తిత్వ నిర్మాణానికి శాఖలు పవిత్ర వేదికలని కితాబు



ఢిల్లీ:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనేది కేవలం ఒక సంస్థ కాదని, వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే ఒక మహోన్నత శక్తి అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. 'నేను' అనే అహాన్ని వీడి 'మనం' అనే సామూహిక భావన వైపు నడిపించే స్ఫూర్తిదాయక ప్రయాణమే సంఘ్ అని ఆయన అభివర్ణించారు.ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో బుధవారం జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ కు ఎన్నో అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ, వాటన్నింటి లక్ష్యం ఒకటేనని,

మిగతా 2లో

# తప్పుడు కేసులతో భయపెట్టాలనుకోవడం అవివేకం

మొదటిపేజీ తరువాయి

తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో "మాట్లాడుతూ తెలుగదేశం పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా తప్పుడు కేసులు పెట్ట డం అలవాటే నని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థ తపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిన ప్రతిసారీ, ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సంబంధం లేని అంశాలను ముందుకు తెచ్చి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇటువంటి చర్యలతో భయపెట్టాలనుకోవడం వారి అవివేక మన్నారు.న్యాయస్థానం బెయిల్ సందర్భంగా ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశాలు నూటికి నూరుశాతం వాస్తవం. వాటిని చదివితే ప్రజలకు నాపై నమోదైన కేసుకు సంబంధించిన నిజాలు అర్థమవుతాయి. కోర్ట్ ఉత్తర్వుల ప్రకారం నాపైన పెట్టిన కేసుకు సంబంధించి ప్రత్యేకంగా మాట్లడలేకపోతున్నాను. అయితే కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు పెట్టినా, భయపడేది లేదు. అన్నింటినీ ఎదుర్కొనేందుకు సిద్దం. ఎప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చినా ఇదే తరహాలో కేసులతో వేధించడం వారికి మామూలే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నాతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బియ్యపు మధుసూధన్ రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. నేను ఇంజనీరింగ్ చదివే సమయంలో నాపైన మొట్టమొదట కేసు పెట్టింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే. తాజాగా లేని లిక్కర్ స్కాంలో జైలుకు పంపినా కూడా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్ గారితో పాటు పార్టీ శ్రేణులు నాకు అండగా నిలిచారు. నాపైన పెట్టిన కేసు ద్వారా కూటమి నేతలు ఒక పైశాచిక ఆనందం పొందడం తప్ప వారు సాధించింది ఏమీ లేదు. నా తల్లిదండ్రులను క్షోభపెట్టడం తప్ప వారికి ఒరిగింది ఏమీ లేదు. ఇలాంటి తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా, వెనకడుగు వేసే ప్రసక్తే లేదు, మరింత గట్టిగా ప్రజల్లోకి వెలతాం. ప్రభుత్వ అసమర్థత బయటపడుతున్న ప్రతి సందర్భంలోనూ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడు తున్నారు. దానిలో భాగంగానే సంబంధం లేని అంశాలను అంటగడుతూ తప్పుడు కేసులు బనాయించి, ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారు.- జైలులో సీసీ కెమేరాలతో ప్రతిక్షణం నిఘాఒక తీవ్రవాదిని చూసినట్లుగా జైలులో నా పట్ల వ్యవహరిం చారు. నన్ను ఉంచిన బ్లాక్‌లో మరో వ్యక్తి లేకుండా చూశారు. కేవలం ములాఖాత్‌ల సమయంలో, లేదా ఇంటికి మూడు ఫోన్ కాల్స్ చేసుకునే అవకాశం తప్ప మరొకటి లేకుండా చేశారు. అంతేకాదు మొత్తం నా కదలికలపై ఇరవై నాలుగు గంటలు పరిశీలించేందుకు నిఘా కోసం సీసీ కెమేరాలను ఏర్పాటు చేశారు. ఆ కెమేరా ఫుటేజీని ఎవరు చూస్తున్నారో తెలియదు. విజయవాడలో కూర్చుని కూడా ఆ ఫుటేజీని చూసే అవకాశం ఉందని తెలుసు. జైలు అధికారులు సైతం నాతో మాట్లాడేందుకు భయపడ్డారు. వసతుల విషయంలో కోర్ట్ ఆదేశాలు ఇచ్చే వరకు ఏ వసతీ కల్పించలేదు. జైలు అధికారులపై ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి ఉంది. అందుకే వారు కూడా నిబంధనల ప్రకారం ఖైదీలకు ఇచ్చే వసతులను కూడా ఇవ్వలేదని "ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు

# సంపాదకీయం

## అమెరికాలో తీవ్ర సంక్షోభం.. 7.5 లక్షల ఉద్యోగులు వేతనం లేకుండా ఇంటికే..



2014 తర్వాత మోడీ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి భారత్ తో కయ్యానికి కాలు దువ్వుతున్న ఏ దేశం కూడా అభివృద్ధిలో ముందుకు కదలలేదు సరికదా.. కనీసం ప్రశాంతంగా ఉన్న దాఖలాలు లేవు. మొదట శ్రీలంక తాము చైనాతోనే ఉంటామని చెప్పింది. ఆ దేశం ఏమైందో చూశాం. ఆ తర్వాత మాల్దీవులు.. అది కూడా, ఇక పాకిస్తాన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు రొట్టెల పిండి కోసం కొట్లాటలు తప్పలేదు. పొరుగున బంగ్లాదేశ్ ఇక ఇప్పట్లో కోలుకునేలా లేదు. సమీపంలోని నేపాల్ ఇలా ప్రతీది నాశనం అవుతూనే ఉంది. ఇక ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా వంతు అన్నట్లు ఉంది.టారీఫ్ ల పేరుతో భారత్ ను వేధించినం దుకు అమెరికా ఎప్పుడూ పశ్చాత్తాపపడలేదు. దాని పాపం దానికే అని మనం ఊరుకున్నాం.. కానీ అనతి కాలంలో అక్కడ కూడా సంక్షోభం ఎదురవుతుంది. అమెరికా వంటి అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం తాత్కాలికంగా మూతపడడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఆరేళ్ల తర్వాత అమెరికాలో సంక్షోభం చోటు చేసుకుంది. నిధుల బిల్లుపై కాంగ్రెస్‌లోని రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. ఫలితంగా ప్రభుత్వం షట్ డౌన్ అయ్యింది. అమెరికన్ల నిత్యజీవితానికి కీలకమైన సేవలు ఒక్కసారిగా నిలిచిపోయాయి. లక్షలాది ఉద్యోగుల వేతనం లేకుండా ఇంటికే పరిమితమవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థలోని లోపాలను, పార్టీల అహంకారాలను బహిర్గతం చేస్తోంది.ప్రతి ఏటా అక్టోబర్ 1వ తేదీ అమెరికా ఫెడరల్ ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభిస్తుంది. దీనికి అవసరమైన నిధులను ఆ దేశ కాంగ్రెస్ ఆమోదించాలి. ఈసారి రిపబ్లికన్లు తాత్కాలిక నిధుల బిల్లును ప్రవేశపెట్టగా, డెమొక్రాట్లు ఆరోగ్య బీమా సబ్సిడీల పొడిగించాలని పట్టుబట్టారు. కానీ రిపబ్లికన్లు ఆ అంశం బడ్జెట్ చర్చల్లో కాకుండా వేరు చేయాలని పట్టుబట్టారు. రెండు వైపులా ఎవరూ తగ్గకపోవ డంతో, బిల్లు ఆమోదం పొందలేదు. ఫలితంగా నిధుల విడుదల నిలిచిపో యింది. 'షట్‌డౌన్ వల్ల ఉద్యోగాలు పోతే, దానికి డెమొక్రాట్లే కారణం అవుతారు' అని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా చెప్తున్నారు. ఈ వ్యాఖ్యలు పరిస్థితిని మరింత దిగజార్చింది. దేశాధినేత ఈ వ్యాఖ్యలు చేయకుండా ఉండాలి. పరిస్థితిని చక్కదిద్దడం పోయి ఆందోళన, భయాలను ప్రజలపై రుద్దడంతో అమెరికన్లు ఖంగారు పడుతున్నారు. వీరిపై ప్రభావం పడే అవకాశం.. 7.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు వేతనం లేకుండా సెలవుపై వెళ్లాల్సిన పరిస్థితి రావచ్చు.అమెరికా మొత్తంగా పార్కులు, మ్యూజియంలు మూసి వేస్తారు. వీసా ప్రాసెసింగ్, రుణాల మంజూరు, పరిశోధనలు పూర్తిగా నిలిచిపోతాయి. పౌర సేవలైన తాగునీటి అందజేత, పారిశుధ్యం, ఇంకా చాలా వరకు సేవలు ఆలస్యం అవుతాయి. అయితే సైన్యం, సరిహద్దు భద్రత, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి అత్యవసర సేవలకు మాత్రం ఎలాంటి భంగం వాటిల్లదు. కానీ ఉద్యోగులకు మాత్రం వేతనాలు కొంత ఆలస్యం కావచ్చు. దీని వల్ల్ ప్రజా జీవన ప్రమాణం దెబ్బతినడమే కాకుండా, ప్రభుత్వంపై విశ్వాసం దెబ్బతింటుంది. గతంలో షట్ డౌన్ల చరిత్ర.. 1981 నుంచి ఇప్పటి వరకు అమెరికా 15 సార్లు షట్‌డౌన్ ఎదుర్కొంది. సాధారణంగా ఇది కొన్ని రోజులు మాత్రమే కొనసాగాయి. 2018లో ట్రంప్ హయాంలో 'బోర్డర్ వాల్' డిమాండ్‌పై 35 రోజులపాటు షట్‌డౌన్ జరిగింది. ఇది అమెరికా చరిత్రలో సుదీర్ఘమైనదిగా చెప్తారు. ప్రపంచంలో ఎలాంటి మార్పులు జరగవచ్చు.. అమెరికా ఒక సూపర్ పవర్ నేషన్. అక్కడి ఆర్థిక వ్యవస్థలో తలెత్తే చిన్నపాటి ఆటుపోటు గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లపై ప్రభావం చూపుతుంది. డాలర్ బలహీన పడితే.. వాణిజ్య అస్థిరత, పెట్టుబడులు తగ్గుతాయి. చైనా లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు దీనిని అవకాశంగా తీసుకోవచ్చు. కాబట్టి షట్‌డౌన్ అనేది కేవలం అమెరికా అంతర్గత సమస్య కాదు.. ప్రపంచానికి కూడా ఆర్థిక సంకేతాలు పంపుతుంది.

## పసిపిల్లల ప్రాణం తీసిన దగ్గుమందు

మొదటిపేజీ తరువాయి

బాధితులు కోల్డ్రిఫ్ మరియు నెక్ట్రో-డిఎస్ సిరప్‌లను వినియోగించినట్లు తేలింది.జిల్లా వ్యాప్తంగా ఈ రెండు సిరప్‌ల విక్రయాలను నిషేధించడంతో పాటు వైద్యులు, ఫార్మసీలు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శీలేంద్ర సింగ్ సూచించారు.

కిడ్నీ వైఫల్యానికి కలుషితమైన సిరప్ కారణమని బయాప్సీ నివేదిక సూచిస్తోందని, నీటి నమూనాలలో ఎటువంటి ఇన్ఫెక్షన్ కనిపించలేదని శీలేంద్ర సింగ్ తెలిపారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా జిల్లా యంత్రాంగం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) నుండి ప్రత్యేక బృందాన్ని పిలిపించింది.భోపాల్ ఆరోగ్య శాఖకు చెందిన ఇద్దరు సభ్యుల బృందం పరాసియా, న్యూటన్ చిక్లీ మరియు సమీప గ్రామాలకు చేరుకున్నారు. దగ్గు సిరప్ నమూనాలను సేకరిస్తున్నారు.

ఇతర ప్రభావిత చిన్నారులను గుర్తించడానికి ఇంటింటికి సర్వేలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆగస్ట్ 24న మొదటి అనుమానిత కేసు నమోదైందని, సెప్టెంబర్ 7న మొదటి మృతి కేసు నమోదైందని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.నరేష్ గోనారే వెల్లడించారు.సెప్టెంబర్ 20 నుండి, చిన్నారుల్లో మూత్రం నిలిచిపోవడం, కిడ్నీ సమస్యల కేసులు ఎక్కువగా వెలువడ్డాయి. ఈ కాలంలో అధికంగా వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయని, కానీ చాలా మంది చిన్నారుల్లో కిడ్నీ సమస్య ప్రమాదకరమైన పరిస్థితిని సూచిస్తోందని అన్నారు. ఐసిఎంఆర్ బృందం రక్తం మరియు ఔషద నమూనాలను మరింత విశ్లేషణ కోసం పూణెలోని వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు పంపిందని అన్నారు.

## అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్

మొదటిపేజీ తరువాయి

నిధులు లేక ప్రభుత్వం షట్‌డౌన్‌కి దారితీసింది.కాగా, ఈ చర్యతో రోజుకి 400 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్న 75 వేల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. కీలక రంగాల్లో పనిచేసే కార్మికులు కూడా.. జీతం లేకుండా పనిచేయాల్సిన పరిస్థితి.

ఈ ప్రతిష్టంభనతో ఎయిర్ సర్వీసెస్, పబ్లిక్ మీడియా, ఆరోగ్య బీమా సబ్సిడీలు తీవ్రంగా ప్రభావితమవుతాయి, అలాగే ఫెడరల్ కాంట్రాక్టర్లు, చిన్న వ్యాపారాలు, శాస్త్రీయ పరిశోధనలు సంస్థలు, దేశవ్యాప్తంగా సేవలపై తీవ్ర నష్టం పడనుంది. మరోవైపు ట్రంప్ షట్‌డౌన్ అమల్లోకి వస్తే ఉద్యోగాలు పోతాయి అని హెచ్చరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ తాజాగా కీలక హెచ్చరిక జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే రెండు రోజులలో చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడిం చారు.

ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. వర్షాలు కేవలం కొన్ని జిల్లాల వరకు మాత్రమే కాక, మొత్తం రాష్ట్రంలో సాధారణంగా గల స్థాయి పైగా ప్రభావం చూపవచ్చని వాతావరణ శాఖ భావిస్తోంది. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వేగంగా బలపడుతోందని వాతా వరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయు గుండం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రేపు తెల్లవారుజామునాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత కూడా ఇదే దిశలో ప్రయాణించి, 3 వ తేదీన దక్షిణ ఒడిశా నుండి ఉత్తర కోస్తాంధ్ర మధ్య తీరాన్ని దాటవచ్చని అధికారులు చెబుతున్నారు.

ఈ వాయుగుండం ప్రభావంతో గురు, శుక్రవారాల్లో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెప్పారు.

రాగల మూడు రోజుల పాటు తీరం వెంబడి గంటకు 30 కిలోమీటర్లకు పైగా వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వ్యక్తిత్వ వికాసంతోనే దేశ నిర్మాణం.. అదే ఆర్ఎస్ఎస్ మార్గం

మొదటిపేజీ తరువాయి

అదే 'జాతికే ప్రథమ స్థానం' అని స్పష్టం చేశారు. ఏ రెండు అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణం అనే బలమైన సంకల్పాన్ని తీసుకున్నారని మోదీ గుర్తుచేశారు. ప్రతి పౌరుడిలో దేశం పట్ల బాధ్యత పెరిగినప్పుడే దేశం బలోపేతం అవుతుందని ఆయన విశ్వసించారని తెలిపారు. అందుకే వ్యక్తి వికాసానికి ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. నేటికీ సంఘ్ శాఖల్లో ఈ వ్యక్తిత్వ నిర్మాణ ప్రక్రియ కనిపిస్తుందని, ఇవి శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలకు దోహదపడే పవిత్ర వేదికలని ప్రధాని అన్నారు.

స్వాతంత్ర్య సంగ్రామంలో డాక్టర్ హెడ్గేవార్ సహా ఎందరో సంఘ్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని మోదీ గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా సంఘ్ పై అనేక దాడులు, కుట్రలు జరిగాయని ఆయన అన్నారు. సంస్థను అణచివేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని, కానీ వాటన్నింటినీ సంఘ్ ఎదుర్కొని నిలబడిందని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా స్వయంసేవకులు ఎన్నడూ ద్వేషానికి ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఏపీలో ప్రతీ నెలా పెన్షన్ పండుగే

మొదటిపేజీ తరువాయి

లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ. 30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ. 75 చేశాను. 2014లో రూ. 1000 , ఆపై 2000 వేలకు పెంచానని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనేమనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్య మంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంలో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పింఛను పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లుమాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాంసూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీ ట వేశామని ముఖ్యమంత్రీ చంద్రబాబు తెలిపారు. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లు ... 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లులకు బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకం వల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు10 కోట్ల ప్రయాణాలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్ లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీ శక్తి కోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలోడ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని సీఎం అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్ లో మొదటి హామీ మెగా డీఎస్సీ . ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093 మందిని, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో ఇప్పటివరకు మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. 2029 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. పేదలు, ధనికులు తేడా లేకుండా అందరికీ రూ.2.5 లక్షలు మేర ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63 కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు రూ 25 లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం.సూపర్ జీఎస్టీ వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దాదాపు రూ.8 వేల కోట్లు తగ్గుతుంది. దీన్ని స్వాగతిస్తూ మనం శాసన సభలో తీర్మానం చేశాం. కారణం...పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం కలుగుతుంది అనేది మా ఆలోచన. కొత్త శ్లాబుల వల్ల ప్రతి కుటుంబానికి...ప్రతినెలా రూ.1000 -1500 వరకు ఆదా అవుతుందని సీఎం అన్నారు. భవిష్యత్ లో కరెంటు చార్జీలు పెంచబోంఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. సమర్థ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. గత ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు రేట్లు పెంచి రూ. 32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. దేశ చరిత్రలో తొలి సారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. నవంబర్ 13 నుంచి ట్రూ అప్ చార్జీలు యూనిట్ కు 13 పైసలు తగ్గుతాయి. పిఎం కుసుమ్ స్కీంల భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు గరిష్ఠంగా రూ. 98 వేలు సబ్సిడీ ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాదిఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కావాలనే ఉద్దేశంతోనే భోగాపురం ఎయిర్ పోర్టు ఇక్కడ నిర్మిస్తున్నాం. గత పాలకుల వల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ప్రారంభిస్తాం. విజయనగరం పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లా. వంశధార, నాగావళి, తోటపల్లి , తారకరామ, తీర్థసాగర్ సహా అనేక ప్రాజెక్టులు మేమే ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ. 2 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడం వల్ల నీటి ఎద్దడి తీరుతుంది. . రూ. 25 కోట్లు వ్యయంతో సార్వగడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలోగా పూర్తిచేసి నీరు అందిస్తాం. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తాం. శాసనాపల్లి సమీపంలో హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేస్తాం. మర్రివలస నుంచి గజపతి నగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. అటు విశాఖ నగరానికి టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి సమీపంలోనే ట్రైబల్ యూనివర్సిటీ కూడా నిర్మాణమవుతోంది. రూ. కోటీ 47 లక్షలతో ఆర్సీఆర్ మిథల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. తుగ్లక్ పాలన ముగిసిందిగతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ ,స్వాతంత్ర్యం వచ్చింది. కొన్ని పార్టీలకు మంచి పనులు చేయడం రాదు. ఇతరులు చేస్తే తట్టుకోలేరు. అడుగడుగునా అడ్డుకునే కుట్రలు చేస్తారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తారు. అలాంటి వారి ఆటలు సాగవు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే అదే వారికి చివరిరోజవుతుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. శ్రీవారి ఆశీస్సులతో ముందుకు నాపై 24 క్లైమోర్ మైన్స్ పేల్చితే... సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామియే నాకు ప్రాణభిక్ష పెట్టాడు. ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లోనూ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రాణదానం ట్రస్ట్ కింద రూ. 688 కోట్ల నిధులను సమీకరించి తిరుపతిలో ఉండే ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం. రాష్ట్రంలో 17 లక్షల శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయంటే అందులో సేవకుల కృషి కూడా ఉంది. విదేశాల్లో ఉంటున్న మన తెలుగు డాక్టర్లు ఓ వారం రోజులు తిరుపతిలో పేదలకు వైద్యం చేసి శ్రీవారి దర్శనం చేసుకోమని నేను పిలుపునిచ్చాను. దేశవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మిస్తున్నాం. అలాగే మసీదులు, చర్చిలు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## అభాగ్యులకు అండగా డాక్టర్ సుందర్ ప్రసాద్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రేకపల్లి ప్రభుత్వ వైద్యశాలలో గతంలో పనిచేసిన డాక్టర్ సుందర్ ప్రసాద్ ఆయన ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా, అభాగ్యులకు అండగా నిలబడి నిరుపేదలను ఆదుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆయన బదిలీపై వేరే జిల్లాకు వెళ్లినప్పటికీ ఈ మండల ప్రజల మీద మమకారం తగ్గలేదు, ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నాను అని అతని స్తోమతకు తగ్గ సహాయం చేస్తుంటారు, అలాగే వరదల సందర్భంలో ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహించారు. సహాయం చేసే మనస్సు ఉండాలి, ఆదుకునే ఆలోచన శక్తి ఉండాలి, ఆరెండు ఉన్న మనస్సున్న మహానీయుడు డాక్టర్ సుందర్ ప్రసాద్ మరో సారి నిరూపించారు. మంగళవారం మండలంలోని శ్రీరామగిరి పంచాయతీలోని చొక్కనపల్లి గ్రామానికి చెందిన ముర్ల శిరీష కు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మండల ప్రజలను అభిమానించే డాక్టర్ సుందర్ ప్రసాద్, స్థానికులు మోడెం నరేష్, సోడే చిరంజీవి, ద్వారా3000/- (మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసి, ఇక్కడి ప్రజల పై ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

## శతాధికురాలు అడబాల. సత్యవతి మృతి

అమలాపురం ప్రజా భూమి,



అమలాపురం పార్ల మెంటు నియోజకవర్గం వానపల్లి గ్రామ కాపురస్తులు రిటైర్డ్ మిలటరీ. కీ.శే.అడబాల. లక్ష్మీ నారాయణ భార్య సోమవారం సాయంత్రం అడబాల. సత్యవతి కన్నుమూశారు. 4గురు కుమారులు. ఒక కుమార్తె. ఈ మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు బంధుమిత్రులు సత్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఆ కుటుం బానికి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు,

## గుర్తు తెలియని ఆడ వ్యక్తి ఆచూకి కొరకు...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక సి పి ఎఫ్ కంపెని సమీపంలో బుధవారం ఉదయం సుమారు 9.గంటల సమయంలో గుర్తు తెలియని ఆడ వ్యక్తి శవం వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరముల మధ్య ఉండి, యర్రవరం గ్రామ శివారు న , ఎన్ హెచ్ -16 రోడ్డు ప్రక్కన, సి పి ఎఫ్ కంపెనీకి ఆనుకొని ఉన్న కాలువలో కుళ్లిన స్తితిలో కనుగొనబడిందని ఏలేశ్వరం పోలీస్ తెలిపారు. ఆ శవం యొక్క రెండు చేతులకు మట్టి గాజులు, రెండు రబ్బర్ చెప్పులు ఉన్నవి, గ్రామస్తుల ద్వారా తెలిసి ఎర్రవరం వి ఆర్ ఓ కొత్త. మణికంట ఇచ్చిన రిపోర్ట్ పై కేసు నమోదు చేయడమైనదని తెలిపారు. ఈ వ్యక్తి యొక్క ఆచూకి తెలిసిన వెంటనే తెలియపరచగలరు. ఈ క్రింది తెలిపిన సెల్ నెంబర్లుకు(ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రత్తిపాడు:9440796530 ఏలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ 9440904835) తెలియపర్చాలని విజ్ఞప్తి చేశారు.

## మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనం

### కుయ్యేరులో ఆకట్టు కున్న రావణాసుర సంహారం

ప్రజాభూమి,కాజులూరు.





శరన్నవరాత్రుల్లో భాగంగా పదోవ రోజు బుధవారం శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాజులూరు మండల పరిధిలో కోలంక , గొల్లపాలెం, కుయ్యేరు కాజులూరు, జగన్నాథగిరి, పెనుమల్ల, అంద్రంగి, మంజేరు, శీల తదితర గ్రామాల్లో అమ్మవారు ఆయాచోట్ల మహిషాసుర మర్ధిని గా దర్శనమిచ్చారు. కుయ్యేరు గ్రామంలో బుధవారం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపంలో రావణాసుర సంహారం కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రావణాసురుడు నిలువెత్తు కటౌట్ ను తయారు చేసి రిమోట్ కంట్రోల్ తో ఈ సాహార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం భారీగా తరలివచ్చారు. దీంతో ఇక్కడ చేసిన ఈకార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. యానం -ద్రాక్షారామం ప్రదాన రహదారిని ఆనుకొని ఉన్న ఈ ఆలయం పక్కన గల కాలువ గట్టు మీద ఈ రావణాసుర సంహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలానే గత పది రోజుల నుంచి ప్రారంభమైన ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం సాయంత్రం గ్రామానికి చెందిన కొర్ల రాంబాబు దంపతులు, నందికోళ్ళ నాగేశ్వర దంపతులు పూజా కార్యక్రమాలు చేపట్టారు. భరతనాట్యం, లలితా పారాయణం, గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని తదితర కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దసరా సంబరాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన డీఈవో

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కొత్తగా డీఎస్సీ 2025లో నియమితులైన 179 మంది ఉపాధ్యాయులకు శిక్షణ నిమిత్తం అవసరమైన భవన సముదాయాన్ని డీఈవో క్రిష్ణప్ప పరిశీలించారు. ఈ డివిజన్ లో పరిధిలో నియమితులైన ఉపాధ్యాయులకు హిందూపురం పట్టణ సమీపంలోని బిట్ ఇంజనీరింగ్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు పరిచయ శిక్షణ ఎనిమిది రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయమై శిక్షణా కేంద్రాన్ని డిఇఓ కృష్ణప్పతో పాటు సీఎంఓ మాలిక్ ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, శేషాచలం, సి ఆర్ ఎం టి లు, కంప్యూటర్ ఆపరేటర్, ఎం ఐ ఎస్ లు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఎవరెవరు ఏమి పని చేయాలని, రెసిడెన్షియల్ ట్రైనింగ్ ను విజయంవంతం చేయాలని కొత్తగా రిక్రూట్ అయ్యే ఉపాధ్యాయులకు అద్భుతమైన శిక్షణ ఇచ్చి ఉత్తమ విద్యను బోధించే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు.



## స్వదేశీ వస్తువులు కొనుగోలు తో దేశాభివృద్ధి

### - ఖాదీ సంత ప్రారంభంలో బీజేపీ ఉపాధ్యక్షులు ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి



స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బీజేపీ ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ పేర్కొన్నారు. వికసిత భారత్ పక్షోత్సవాల్లో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ హైస్కూల్లో ఖాదీ సంత కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద్ తో సహా ఖాదీ సంతను ప్రారంభించారు . అనంతరం గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదీ వస్త్రాలు నాణ్యతతో కూడిన మేలైన వస్తువులు అన్నారు. విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశి వస్తువులపై మొగ్గు చూపాలని సూచించారు. రెండో రోజు కూడా సంత కొనసాగుతాదన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పలకా రవి, కొణతాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ సర్క్యులర్ ఆదివాసి చట్టాలకు విరుద్ధం ( పులి సంతోష్ కుమార్ )

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




సుమారు 40 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో నివసించకుండా వేరే ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటూ, కనీసం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులుగా కూడా గుర్తింపు లేనటువంటి గిరిజనేతర భూస్వాములకు రక్షణ కల్పిస్తూ సబ్ కలెక్టర్ సర్కులర్ ఇవ్వడం ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు విరుద్ధమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న తమ భూములకు లక్ష 15 వేల చొప్పున 2010-2011 సంవత్సరాలలోనే నష్ట పరిహారం తీసుకోవడమే కాకుండా, ప్రతి ఏడాది వేల కొద్ది కౌలు పెంచుతూ ఆ భూముల నుంచి లక్షల రూపాయలు తింటా ఉంటే, ఏజెన్సీ ప్రాంతంలో ఒకపక్క పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులుగా ఉండి భూమిలేని నిరుపేద ఆదివాసీలు ఆయా భూములు సాగు చేసుకుంటామంటే అధికారులు సర్క్యులర్ల రూపంలో ఆదివాసీలకు అన్యాయం చేయాలని చూడడం సరికాదని, ఆయా భూములను తమ గ్రామాలను ఖాళీ చేసే వరకు స్థానిక ఆదివాసీలే సాగు చేసుకుంటారని సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఏజెన్సీలో హక్కులు చట్టాలు ఆదివాసీలకా? లేక ఈ ప్రాంతంలో లేని గిరిజనేతర భూస్వాములకా? అన్నది అధికారులు ఆలోచించాలని అన్నారు. ఈ ఈ ప్రాంత స్థానిక నిర్వాసిత గిరిజనేతరుల భూములను ఒక్క సెంటు కూడా ఆదివాసీలు ముట్టుకోలేదని ఇక్కడ లేకుండా బయట ప్రాంతంలో స్థిరపడ్డ వారి భూములను మాత్రమే ఆదివాసీలు సాగు చేయడం జరుగుతుందని ఈ విషయం అధికారులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, కొంతమంది రాజకీయ పబ్బం కొరకు స్థానిక గిరిజనేతరుల భూములను కూడా ఆదివాసీలు ఆక్రమించుకుంటున్నారని తప్పుడు సమాచారాన్ని అధికారులకు తెలిపి, అధికార అండతోటి ఇలాంటి సర్కిలర్లను ఎన్ని తెచ్చిన ఆదివాసీలు భూములను వదిలిపెట్టేది లేదని ఆయన పేర్కొన్నారు. 1/70 చట్టం ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో స్థానికంగా లేని, నిర్వాసితులే కానీ గిరిజనేతర భూస్వాములకు అండగా అధికారులు ఇలాంటి సర్క్యులర్లను జారీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు అని, ఈ ప్రాంతంలో ఆదివాసీల హక్కులు చట్టాలు కాపాడ్డానికి ఉన్నారా? లేక వారి హక్కులు చట్టాలను నిర్వీర్యం చేయడానికి పూనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఆయా భూములను ఆదివాసీలు సాగు చేస్తారు తప్పితే మరల నష్టపరిహారం తీసుకున్న స్థానికంగా లేని నిర్వాసితుల కానీ భూస్వాములకు అప్పగించేది లేదని ఆయన తెలిపారు.

## సీఆర్సీలో ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం, జీఎంసీ బాలయోగి జయంతి వేడుకలు

### బాలయోగి లాంటి నాయకుడు మళ్ళీ రారు - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - వృద్ధులను గౌరవించడం, వారిని జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత నేటి తరంపై ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం రావులపాలెం సీఆర్సీ లో జరిగిన ప్రపంచ వృద్ధుల దినోత్సవం, దివంగత జీఎంసి బాలయోగి జయంతి వేడుకల్లో ఆయన కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, తదితరులతో కలసి వృద్ధులందరికీ అన్నదానం, వస్త్రదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఆర్సీ వృద్ధుల ఆశ్రమం ఏర్పాటులో అప్పటి శాసనసభ్యునిగా ఉన్న తాను, లోక్ సభ స్పీకర్ గా ఉన్న బాలయోగి అండదండలు అందించామని, రెండున్నర దశాబ్దాలుగా ఈ వృద్ధుల ఆశ్రమం ఎందరో వృద్ధులకు ఆశ్రయం ఇవ్వడం ఎంతో సంతోషాన్ని అందిస్తుందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వారిని అభిమానించి, ఆదరించి, ఆప్యాయతతో యోగ క్షేమాలను చూసి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కోనసీమ ముద్దుబిడ్డ జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా ఆయన దేశానికి, కోనసీమ ముఖద్వారం అయిన ఈ ప్రాంతానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. దశాబ్దంన్నర రాజకీయ జీవితంలోనే ఆయన ఎన్నో అమూల్యమైన సేవలు కోనసీమకు అందించారన్నారు. కోనసీమలో ఏ మూలకు వెళ్ళినా బాలయోగి చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. అప్పట్లో జాతీయ రహదారి రూట్ మ్యాప్ మారిందని ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని చూసి తాను ఆ అంశాన్ని అప్పటి స్పీకర్ గా ఉన్న బాలయోగి దృష్టికి తీసుకు వెళ్లగానే ఆయన హుటాహుటిన స్పందించి మన ప్రాంతం నుంచే జాతీయ రహదారి నిర్మాణం చేసేలా చూశారన్నారు. దానితో జొన్నాడ వద్ద గౌతమీ నదిపై, గోపాలపురం వద్ద వశిష్ట నదిపై రెండు వారధులు వచ్చి నేడు ఈ ప్రాంతానికి తలమానికంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి, చిన్న కెవి, చిన్నం శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి అచ్చిరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

### - జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త డా. హరీష్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో జనసేన పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినట్లు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కర్త డా.హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలలా జనసేన పార్టీ నాయకులు, కార్యాచరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కీలక వంటి పాత్ర అంశాల గురించి మరియు కార్యకర్తల అభిప్రాయ సేకరణలు చర్చించినట్లు తెలియజేశారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు ప్రాధాన్యత కల్పనే జనసేన పార్ట్ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృక్పథం అని తెలియజేశారు. దసరా నుంచి పవన్ కళ్యాణ్ త్రిశూల వ్యూహం మొదలవుతుందని, ప్రతి కార్యకర్త నాయకులు గా తయారు చెయడమే లక్ష్యం అని, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ భావజాలాన్ని, సేవా భావాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఈ కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ సమన్వయ కర్త డా.హరీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, గురుప్రసాద్, శిరీష్, వంశీ, శ్యాం, మనోజ్, మల్లికార్జున, దేవా, జయచంద్రుడు, లక్ష్మణ, ఉదయ్, శివ, కళ్యాణ్, విజయ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి, పులివెందుల



కడప జిల్లా ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నచికేత్ విశ్వనాథ్ ను రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా,తొండూరు తెలుగు దేశం నాయకుడు మల్లికార్జున్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి లు ఆయన కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో ఉన్న ప్రధాన స్థానిక సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు వంటి అంశాలపై ఆయనతో చర్చిం చారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం: డిఎస్పి

ప్రజాభూమి మార్కాపురం



శివారు ప్రాంతాల్లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన డి.ఎస్.పి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు మరియు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని ముందస్తుగా మందు బాబులకు అవగాహన కల్పించిన పోలీసులు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న మందు సీసాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమార్కెట్ యాడ్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎస్సై సైదుబాబు, పోలీస్ సిబ్బంది..పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు :డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



దసరా పండగ సందర్భంగా ప్రజలు, నేతలు, కార్యకర్తలు,హింధుబంధువులకు విజయయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్, ఏలూరి రాంచంద్రారెడ్డి.. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. శుభప్రదమైన విజయదశమి.. చెడుపై మంచిది సాధించిన విజయానికి ప్రతీక. దేవతా శక్తులను ఆరాధించే ఈ దసరా పర్వదినం, మనల్ని సానుకూల దిశలో నడిపించాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిలషించారు.

## వాసవి విజన్ క్లబ్ పూర్వ అధ్యక్షులకు ఘన సన్మానం

ప్రజాభూమి మార్కాపురం



వాసవి విజన్ క్లబ్, వారు వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్స వమును పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము నందు క్లబ్ పూర్వ అధ్యక్షు లైన వెలుగూరి వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, గుర్రం రామారావు, చినమనగొండ శివకుమార్ .ను అధ్యక్షులు లింగం పూర్ణచంద్ర రావు, ట్రెజరర్: దారా సుబ్బారావు సన్మానించడం జరిగినది, కార్యక్రమానంతరం ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించు కోవడం జరిగినది, ఈ కార్యక్రమమునకు రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు, విజన్ క్లబ్ మాజీ కార్యదర్శి: పెసల సుబ్రహ్మణ్యం, యల్లంపల్లి సుబ్బారావు,ఆవోపా సభ్యులుపాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం




ఒంగోలు టౌన్ స్థానిక ఎస్పీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన ప్రకాశం జిల్లా సూపరిడెంట్ అప్ పోలీస్ వి.హర్షవర్ధ న్రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన. గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు

## కనీస వేతనాల సలహా మండలి డైరెక్టుగా కాకర్ల శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన కాకర్ల శ్రీనివాసులు .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా కాకర్ల శ్రీనివాసులు యాదవ్ నియామకం పట్ల పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపినదేవలూటి శంకర్

ప్రజాభూమి మార్కాపురం



ఏపీ & తెలంగాణ రాష్ట్రాల తెలుగు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రజక విద్య సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణల రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలు,సిరి సంపదలతో సుఖ సంతోషాలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కనకదుర్గమ్మ వారి దీవెనలు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు..

## కొత్త జి ఎస్ టీ విధానం పై ప్రతీ ఒక్కరూ అవగాహనా కల్గి ఉండాలి.

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి శంఖవరం



శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో వినియోగదారులు, స్థానిక వర్తక సంఘాలతో ఎమ్మెల్యే సత్య ప్రభ సమావేశం బుధవారం అయ్యారు.కేంద్ర ప్రభుత్వం జిఎస్టి 2.0 నూతన స్లాబ్ విధానం ద్వారా ప్రజలకు చేకూరనున్న లాభాల గురించి ఈ సందర్భంగా ఆమె వివరించారు. నూతన స్లాబ్ విధానం ద్వారా ఇప్పటివరకు అమల్లో ఉన్న 28 శాతం వస్తు సేవల పన్ను 18 శాతానికి , 18 శాతం ఉన్న వస్తు సేవల పన్ను ఐదు శాతానికి తగ్గనుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల రూపాయలు కలిసి వస్తుందని ఉన్నారు.జిఎస్టి తగ్గించడం ద్వారా వస్తు సేవల పన్ను శాతం తగ్గి, ధరలు తగ్గుతాయని, తద్వారా కొనుగోలు శక్తి పెరిగి, అమ్మకాలు పెరుగుతాయని, ఈ విధానం వినియోగదారుడు కి, వ్యాపారికి లాభదాయకం అన్నారు.ఈ విధానంను రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే అంగీకరించి వర్షం వ్యక్తం చేశారని ఒక ఎమ్మెల్యేగా నేను కూడా ఈ నూతన విధానం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క కార్యకర్త కరపత్రాలు పంచుతూ , ప్రతి ఇంటికి చేకూరే ప్రయోజనాన్ని తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## .గోపన్నపాలెంలో దుర్గా మాతకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన గోపన్నపాలెం ఆలయ కమిటీ



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

మండలంలోని గోపన్న పాలెం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ తల్లి 35వ వార్షికోత్సవం సందర్భంగా దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కొండేటి హనుమంతు, తోట రామకృష్ణ పలువురు సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. వారి వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు మారగాని సత్యనారాయణ, చలసాని శ్రీధర్, ఏనుగు శీను, బజారు గణేష్, బొర్రా చందు, చమ్మలమూడి రాము, భవాని ప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## లలిత శ్రీ పీఠంలో మహి మహిషాసుర మర్దిన్దిగా అమ్మవారు



ప్రజా భూమి, కామవరపుకోట

లలితాశ్రీపీఠంనందు బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా పూజలు అందుకున్నారు. ఉదయం యజమానులచే పరివారసమేత శ్రీచక్రరాజమునకు గోక్షీరాభిషేకం, త్రిదేవీ అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన చేసారు. అనంతరం సుదర్శనం దుర్గబాబు నవరాత్రి విశిష్టతను తెలియజేసి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మహదాశీర్వచనం తీర్ధప్రసాద వితరణ చేసారు. లలితాభట్టారికాదేవి హంసవాహనంపై వేంచేసి గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, వేలేరుపాడు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఉపయోగ కార్యక్రమం పై బుధవారం అవగాహన సదస్సును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ రాజు ,జంగారెడ్డిగూడెం ఆర్డీవో ముక్కంటి, మండల పరిషత్ అధికారి శ్రీహరి ,కేఆర్ పురం ఐటిడిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజబాబు, లు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు, గ్రామ సంఘం సభ్యులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వరద చుట్టుముట్టిన గ్రామాల్లో సైతం కొనసాగిన పెన్షన్ల పంపిణీ



ప్రజాభూమి, వేలేరుపాడు

గోదావరి వరద గ్రామాలను చుట్టుముట్టినప్పటికీ ,ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అందించే పెన్షన్ల పంపిణీని యధావిధిగా ఒకటవ తేదీ బుధవారం పంపిణీ చేయడం విశేషం. అధికార యంత్రాంగం తమదైన శైలిలో ప్రభుత్వ ఆదేశానసారం ఉదయాన్నే ఆయా గ్రామాలకు నాటు పడవలు, మరపడవల్లో చేరుకొని పెన్షన్ల పంపిణీ కొనసాగించారు. దీనితో పెన్షన్లు అందుకున్న వారంతా కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోలు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు వెంకన్న, కొటారి సత్యనారాయణ, ముదిగొండ రామకృష్ణ, రాయల్ నాగయ్య తదితరులంతా ఉన్నారు.

## అనుమానిత వ్యక్తులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ వారి హెచ్చరిక



ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఆరుగురు సభ్యులతో కూడిన ఒక రాబరీ గ్యాంగ్ పెదపాడు దెందులూరు పెదవేగి పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు సమాచారం అందినట్లుగా పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు అందించారు.ఈ గ్యాంగ్ ఇప్పటికే పలు చోట్ల నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ఈ ముఠా సభ్యులు ఎక్కువగా తక్కువ రేటు ఉన్న లాడ్జలలో నివాస ప్రాంతాలుగా ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు.ఏ ప్రాంతంలోనైనా, ఎక్కడైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంది. కనుక ఎప్పటికప్పుడుప్రజలకు పోలీస్ వారి యొక్క సూచనలు పాటించాలని తెలియజేశారు.ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 కి ఫోన్ చేసి పోలీసులను సమాచారం అందించాలన్నారు.మీ ఇంటిలో లో ఉన్నవిలువైన ఆభరణాలు డబ్బులు సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవాల్సిందిగా తెలియజేశారు. సమాచారం ను ఎక్కువ మందికి చేరవేసి జాగ్రత్తలు తీసుకోవాలినీ చెప్పారు.

పెదవేగి సర్కిల్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల యొక్క పరిధిలో ఆటో లలో మైక్ ద్వారా ప్రచార కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అనుమానిత వ్యక్తులు ప్రజలకు తారసపడితే

సెల్ నెం. ఇన్స్పెక్టర్ పెదవేగి యొక్క సెల్ ఫోన్ నెంబర్ 9440796635ఎస్ఐ పెదపాడు యొక్క నెంబర్ 9440796637దెందులూరు ఎస్సై యొక్క ఫోన్ నెంబర్ 9440796654 లకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం లో పింఛన్దారులకు మరింత లబ్ధి

### దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి దెందులూరు ప్రతినిధి:

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని, సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతినెల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక పండగలా నిర్వహిస్తూ పించన్దారులకు మరింత అండగా నిలుస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం గోపన్నపాలెం, సోమవరప్పాడు గ్రామాల్లో బుధవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని పింఛన్దారులకు వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్ సొమ్మును అందించారు.. ఈ సందర్భంగా కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్దారులకు మరింత లబ్ధి చేకూరిందని, ప్రభుత్వం తమ సంక్షేమం పట్ల ప్రాధాన్యత ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని తెలుపుతూ ఫించన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ పరికరాలు పై జిఎస్టి తగ్గింపు: రైతులకు జీఎస్టీ అవగాహన ర్యాలీ



ప్రజా భూమి, కామవరపుకోట

స్థానిక మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా వ్యవసాయ రంగం మరియు వ్యవసాయ అనుబంధ శాఖలలో జీఎస్టీ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మండల వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు వివరించారు. మండల స్థాయి అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామవరపుకోట గ్రామంలో స్థానిక పాత సొసైటీ పెట్రోల్ బంకు వద్ద నుండి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వరకు వ్యవసాయ సిబ్బంది మరియు మండల కూటమినాయకులు కలసి జెండా ఊపి ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అవగాహన కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా రైతులు కు జిఎస్టి 18% శాతం నుండి 5% వరకు జీఎస్టీ తగ్గుదల ఎటువంటి ఉత్పత్తులపై తగ్గిందో తెలియజేశారు, ముఖ్యంగా ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు, ఎరువుల ముడి పదార్థాలపై, బయో పురుగు మందులు మరియు సూక్ష్మ పోషకాలు, సౌర శక్తితో నడిచే పరికరాల మీద, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం, ఆహార శుద్ధి పరిశ్రమల్లో తయారుచేసిన కూరగాయలు పండ్లు, ఆక్వా కల్చర్ మరియు తేనెటీగల పెంపకం, చాపల ఉత్పత్తులపై ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దీనివలన రైతులు వ్యవసాయ పనిముట్లు మరియు వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకే పొందగలుగుతారు. చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంటా మురళి మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి తగ్గించిన జిఎస్టి రేట్లు అమల్లోకి వచ్చాయని దీనివలన సామాన్య మధ్య తరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. దీనిపై ప్రతి పంచాయతీలో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులైన , మాజీ జడ్పీటీసీ సభ్యులు గంట సుధీర్ బాబు , కామవరపుకోట సొసైటీ చైర్ పర్సన్ గంట మాధవరావు , మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు సుబ్బారావు , టిడిపి మండల అధ్యక్షులు ఏలూరి హరిబాబు , బిజెపి నాయకులు బాలవర్ధి రాజు, గంట సురేష్, కాకి సురేష్ మరియు రైతు సోదరులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పనితీరుపై ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి ప్రశంసలు.



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

దెందులూరు మండలం గోపన్నపాలెం లోని ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రాంగణంలో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికార యంత్రాంగం, రైతుల భాగస్వామ్యంతో ఆద్యంతం ఎంతో పండుగ వాతావరణం లో కొనసాగింది.కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్టి విధానం వల్ల అన్ని రంగాల ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందని ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ.జీఎస్టీ సవరణ వల్ల అన్ని రంగాల ప్రజలకు ఏ విధంగా లబ్ధి జరుగుతుందని అంశాలపై ప్రతివారం ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. దెందులూరు నియోజకవర్గం లో ఏ కార్యక్రమం చేపట్టినా కూడా ఏదో నామమాత్రంగా కాకుండా ఎంతో చిత్తశుద్ధితో నిబద్ధతతో కార్యక్రమాలు నిర్వహించే నాయకుడు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ . ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను" అంటూ ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మనకు మన కుటుంబాలకు మేలు జరగాలని పేస్టు బ్రష్ నుంచి ఎన్నో నిత్యవసరాలపై జిఎస్టి ద్వారా రేట్లు తగ్గించబడ్డాయి. అని చెప్పడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో బిజెపి సహాయ సహకారంతో శరవేగంగా పోలవరం పరుగులు పెడుతుంది అని, 2027 నాటికి దెందులూరు మండలంలో ఉన్న అప్లాండ్ పొలాలన్నిటికీ కూడా పోలవరం ప్రాజెక్టు కి అనుసంధానం చేసేలాగా చేసే బాధ్యత కూడా ప్రభుత్వంకి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు కొవ్వలి, పోతునూరు, దోసపాడు గ్రామాలు వంటివి గోదావరి జలాలు దెందులూరులో కొంత భాగం మాత్రం అనుభవిస్తున్నారని, ఇప్పటికే కొప్పుల వారి గూడెం ఎస్కేప్ ద్వారా పలు గ్రామాలకు నీరు అందిస్తున్నామని, అది పూర్తిస్థాయిలో 2027 తర్వాత ఏవైతే పూర్వీకులు నాటి నుంచి ఉన్న చెరువులన్నిటిని కూడా మళ్లీ నింపి ఆ చెరువుల్లో గోదావరి జలాలు నింపి , ఆ నీటితోనే త్రాగునీరు సాగునీరు సమృద్ధిగా అందించబోతున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అదేవిధంగా నా 4 మండలాలు కూడా రూ. 200 కోట్ల పైచిలుకు అంచనాలు తయారుచేసి ఉప ముఖ్యమంత్రి , పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వారి సహకారంతో పోలవరం నుంచి నీటిని తీసుకురావడంలో 25 ప్రపోసల్స్ కూడా సబ్మిట్ చేయడం జరిగిందని జలజీవన్ మిషన్ ద్వారా దాన్ని సాధించడానికి ఎంపీ సహకారం తీసుకుని తప్పనిసరిగా సాధిస్తామని కూడా తెలియజేస్తున్నామని తెలిపారు. గోపన్నపాలెం లోని ప్రభుత్వ వ్యాయామ కళాశాల అభివృద్ధికి సహకరించేలా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ పరిధిలోని రైతులకు నూతన రైతు రథాలు మంజూరయ్యేలా మరిన్ని చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.

## ఎస్పీ ఆదేశాలతో భవాని భక్తులకు అల్పాహారం, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీచేసిన... అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్.సూర్య చంద్రరావు

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ వివిధ ప్రాంతాల నుండి విజయవాడ కాలి నడకన వెళ్ళుతున్న భవాని భక్తులకు అల్పాహారం పంపిణీ చేసినారు.దసరా ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుండి విజయవాడ కాలి నడకన వెళ్ళుతున్న భవాని భక్తులు విజయవాడ వెళ్లే క్రమంలో భక్తులకు మంచి నీరు అల్పాహారం మజ్జిగ ను కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్. భవాని భక్తులకు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ స్వయముగా అల్పాహారాన్ని మరియు మజ్జిగ ను మంచినీళ్లు సరఫరా చేసినారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో నుండి విజయవాడ అమ్మవారి గుడికి వెళ్లేటటు వంటి భవాని భక్తులు జాగ్రత్తగా రోడ్డుకు ప్రక్కగా సర్వీస్ రోడ్ నందు నుండి ప్రయాణం చేయాలని, హైవేలలో నడిచే సమయాలలో ఒకరికి ఒకరు వాహనాల యొక్క రాకపోకలను గమనిస్తూ గమ్యస్థానానికి చేరుకుని భవాని భక్తులు వారి యొక్క ముడుపులు తీర్చుకోవాలని, ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్ సేఫ్టీ మొబైల్ భవానీ భక్తులకు రోడ్డుపై ఎటు వంటి ఆటంకాలు లేకుండా క్లియర్ చేస్తారని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ డిటిఆర్బి మధు ఏఎస్ఐ లో రోడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వం సత్వర నాయకులకు కులస్తుల సమస్యను పరిష్కరించాలి

### నాయక క్యాస్ట్ రిలే నిరాహార దీక్షలో 10 రోజు



ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం లో నాయక కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం పదో రోజుకు చేరుకున్నా సరే అధికారుల నుంచి ఇటువంటి స్పందన రాలేదు. ఈ కార్యక్రమంలో ఈరోజు కామవరపుకోట సొసైటీ మాజీ చైర్మన్ గంటా సత్యం బాబు . సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, కమ్యూనిస్ట్ లీడర్ అందుగుల ఫ్రాన్సిస్ నాయకుల కులస్తుల రిలే నిరాహార దీక్షకు మద్దతు పలికారు. సొసైటీ మాజీ చైర్మన్ గంటా సత్యంబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనాయక్స్ కులస్తులు ఎంతో కాలంగా ఎస్టీ సర్టిఫికెట్లు తీసుకుంటూ నివసిస్తున్నారు. పూర్వం వేటాడుతూ, పోడి వ్యవసాయం చేస్తూ జీవించేవారు. అట్లాంటి వీరికి ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వకపోవడం చాలా దారుణమైన విషయము దీనిపైన అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. టీవీఎస్ రాజు , ఫ్రాన్సిస్ మాట్లాడుతూ వీళ్ళు పది రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు అధికారుల స్పందించకపోవడం చాలా దారు ణంగా ఉంది వెంటనే స్పందించకపోతే తదుపరి యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకోవడం జరుగు తుందని డిమాండ్ చేశారు. కొమరం భీం నాయక కులస్తులు మాట్లాడుతూ ఈ విషయం పై ఎమ్మెల్యే మాట్లాడిన , అధికారుల నుంచి ఇటువంటి స్పందన రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగి స్తుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అని నాయకుల సంఘం తీర్మానించింది. తమ ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి

### చింతలపూడి తహాశీల్దార్ స్లీవరాజు

ప్రజాభూమి (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని ఐదు గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నట్టు బుధవారం చింతలపూడి తహాశీల్దార్ స్లీవ రాజు అన్నారు. మీడియాతో మాట్లాడుతూ చింతలపూడి మండలంలో మొత్తం 38 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, ఇప్పటివరకు 7 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, ఐదు గ్రామాల్లో అనగా నామవరం, పోనుకుమాడు, వెంకటాపురం, వెంకటాద్రి గూడెం, వెంకట రాయపురం గ్రామాల్లో ప్రభుత్వం జరిపిన రీ సర్వేలో గ్రామాల రైతు వారి భూములు కూడా రీ సర్వే పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించిం,నట్లు తహసిల్దార్ స్లీవ రాజు తెలిపారు.పై గ్రామాల్లో బుధవారం నుంచి గ్రామసభలు జరుగుతున్నాయని, నాలుగు బృందాలుగా విడిపోయి ఆయా గ్రామాల్లో సర్వేయర్లు, వీఆర్వోల ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి వీటి ద్వారా రీ సర్వే చేయు విధానంపై అధికారులు రైతులకు తెలియజేస్తున్నారనీ అన్నారు. అధికారులు ప్రతి రైతు భూములు రీ సర్వే నిర్వహించి ఒకరోజు ముందు రైతులకు నోటీసు ఇస్తారని రైతుల భూమికి సంబంధించిన వారి హక్కు పత్రాలను సర్వేకు హాజరయ్యే ముందు పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.పత్రాలు చూపించిన ఎడల సర్వే చేసి రెవెన్యూ రికార్డులను మార్పు చేస్తారని వారన్నారు. అలాగే 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ చేయవలసిందిగా భారత ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇచ్చారని, బూత్ అధికారులు అందరూ 2002 సంవత్సరం ఓటర్ లిస్ట్ ను 2025 ఓటర్ లిస్ట్ కు మ్యాపింగ్ చేస్తున్నారు, కాబట్టి మండలంలోని ఓటర్లు అందరూ సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కె. దర్శన్ ,రీసర్వే డిటి డి. సంధ్య కుమారి పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో రైతులకు భారీగా లబ్ధి.....

### ఒకటో తేదీ వచ్చిందంటే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెద్ద పండుగ– మంత్రి రామానాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతాంగానికి భారీగా లబ్ధి చేకూరిందని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి గ్రామంలో జీఎస్టీ తగ్గింపుతో రైతులు ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ట్రాక్టర్ల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు పాల్గొన్నారు. స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతాంగంలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జీఎస్టీ తగ్గింపు ద్వారా కలిగే అవగాహన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందు వృద్ధురాలికి పెన్షన్ సొమ్మును అందజేశారు. ఆమె యోగక్షేమాలు అడిగారు. కట్టెల పొయ్యి పై వంట చేయడం చూసి గ్యాస్ స్టవ్, సిలిండరు, కనెక్షన్ ఇస్తానంటూ భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఒక నెల తీసుకోకపోతే పెన్షన్ ఇచ్చేవారు కాదని నేడు చంద్రబాబు మూడు నెలల వరకు ఒకేసారి ఇచ్చే అవకాశాన్ని కల్పించారని అందువల్లనే రెండు నెలలు సొమ్ము కలిపిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ వచ్చిందంటే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెద్ద పండుగ వంటిది అన్నారు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సొమ్ము పది రెట్లు పెంచి అందజేస్తున్నామన్నారు.వ్యవసాయ రంగంలో జిఎస్టి తగ్గింపుతో రైతులకు అన్ని రకాలుగా ఆర్థిక లాభాలు పొందేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధి చేశాయి.మహిళలకు ప్రయోజనం కల్పించేలా ఆరోగ్యం, ఆర్థిక సాధికారత, ఆహారం,గృహ వస్తువులపై ఖర్చు తగ్గుతుందన్నారు.టీవీలు, టీవీలు, ఫ్రిజ్లు ఏసీలు చిన్న కార్లు, బైకులు వంటివి సాధారణ కుటుంబాలు సులభంగా కొనుగోలు చేయగలరన్నారు.ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.త్వరలోనే ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు అందించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో బోనం నాని,బొప్పన హరి కిశోర్,ఆర్ సూర్య నారాయణ రాజు,యం పెద్దిరాజు, కదలి గోపీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

గురువారం , 2 అక్టోబర్, 2025

## పేదలకు భరోసా కల్పించేలా సామాజిక పింఛన్ల పంపిణీ

### కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం -జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యం లభిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలుకావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. బుధవారం జగ్గంపేట అంబేద్కర్ నగర్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. జగ్గంపేట మండలంలో మొత్తం 11980 ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మండలంలో మొత్తం నియోజకవర్గానికి సంబంధించి దాదాపు రూ. 20 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తుంటే జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని నవీన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎస్. వి. ఎస్ . అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాంద్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పీల మహేష్, రాయి సాయి సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, నండ్ల చిరంజీవి, కొండ్రోతు శ్రీను,నలమాటి ఆనంద్, పలివెల ఏసురాజు, సందక శంకర్ పాల్గొన్నారు.

## సి రాయవరం గ్రామములో సూపర్ జి యస్ టీ సూపర్ సేవింగ్స్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా దిశగా జైష్ జి ఎస్ టీ సంస్కరణలు చేపట్టిందని సి.రాయవరం కూటమి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో గ్రామ నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో సూపర్ జి యస్ టి, సూపర్ సేవింగ్స్ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు.ఈ జి యస్ టీ సంస్కణలు వల్ల రైతులకు,విద్యారంగానికి,చిరు వ్యాపారులకు,యువ సాంకేతిక నిపుణులకు,పేద మధ్యతరగతి వర్గాలకు, పేద మధ్యతరగతి గృహిణులు కు మేలు జరగనుందని అభిప్రాయపడ్డారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు,అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోదన్నారు.దానితో పాటు ఇటువంటి సంస్కరణలు వల్ల రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ మే ఆదుకోవాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గోదావరి వరదలు సంభవించి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని, ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. మండలంలో గత వారం రోజుల నుంచి వస్తునటువంటి వరదల వల్ల రామవరం పంచాయతీ పరిధిలోని సోములగూడెం, రామవరం గ్రామాల్లో వరదనీటిలో ముంపునకు గురైన వరి, మిర్చి పంట పొలాలను ఎంపీపీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా పొలాలు ఇంకా సుమారు వారం కి పైన రోజులు గడుస్తున్నా వరద నీటిలోనే మునిగి ఉన్న పరిస్థితి ఉన్నదని, గోదావరి వరదల వల్ల చాలా ఎకరాల వరకు నష్టం వాటిల్లిన పరిస్థితి కనబడుతున్నదనీ, వరదలు కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 ఇచ్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది. వి ఆర్ ఓ ఐమావతి, అగ్రికల్చర్ సరీత, సర్వేర్ నరసింహారావు, సీపీఎం పార్టీ నాయకులు కారం సుందరయ్య, పి,బోజ్జి, ఆసు లక్ష్మయ్య, పీసా కార్యదర్శి గొర్రె రాజు, గ్రామస్తులు బోదిబోయిన సురేష్, కుంజ బుచ్చిరాజు, పుసం,సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

## చుట్టూ గోదారి అయినా ఆగని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలో వారం రోజులుగా గోదావరి శబరి వరదలు సంభవించి, దాదాపు 50 గ్రామాలకు మండల కేంద్రాలకు రాకపోకలు స్తంభించాయి. ఎవరూ ఎటువెళ్లలేని పరిస్తి ఏర్పడింది, ఎందుకంటే చుట్టూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్న గోదావరి. అధికారులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండెందుకు జలదిగ్బంధంలో ఉన్న ఆయాగ్రామాల వద్ద అధికారులు నాటు పడవలను ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. మండలంలో సుమారు 50 గ్రామాలకు రోడ్లు బ్లాక్ అవ్వడం వలన ప్రజలు నాటు పడవలపై మండల కేంద్రాలకు, రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితిలో అధికారులు బాధ్యతా యుతంగా బుధవారం అక్టోబర్ 1 వ తారీకున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇచ్చు కార్యక్రమము ఉన్నందున మండలంలో ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైన అన్ని గ్రామాలలో ఉన్న పెన్షన్ దారులకు నాటు పడవలపై వెళ్ళి పెన్షన్ ఇచ్చు విదముగా, మండల పరిషత్ అధికారి పి. ఎమ్మానుఎల్ పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఆదేశాలు చేశారు. ఈ నేపథ్యంలో మండల సచివాలయ సిబ్బంది వరద ప్రవాహాన్ని ఎదుర్కొని నాటుపడవలపై జలదిగ్బంధంలో నున్న ముంపు గ్రామలకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు దిగ్విజయంగా అందించారు. దీంతో లబ్ధిదారుల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది, నిండుగోదార్లలో కూడా సాహసోపేతంగా నాటిపడవల పై లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించినందుకు అధికారులకు కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెన్షన్లను దిగ్విజయంగా అందించిన పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి స్థానిక ఎంపీడీవో ఇమ్మానియల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిదానంగా తగ్గుతున్న గోదావరి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



గోదావరి శబరి నదులకు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు ప్రభావంతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి మండలం వద్ద బుధవారం నాటికి తగ్గుముఖం పట్టింది. మంగళవారం నాటికి వి ఆర్ పురం మండలం వద్ద 20.10 మీటర్ల కు చేరుకొని డేంజర్ లెవెల్లో ప్రవహించిన గోదావరి సోమవారం సాయంత్రం నాటికి తగ్గుముఖం పట్టి 19.94 మీటర్లకు చేరుకొని నిదానంగా తగ్గుతూ



గోదావరి ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలానికి ఎగువన ఉన్న భద్రాచలం వద్ద మంగళవారం రాత్రికి నాటికి 50 అడుగులకు చేరుకొని నిలకడగా ఉన్న గోదావరి, సోమవారం సాయంత్రం నాటికి 45.50 అడుగులకు చేరుకొని అక్కడ వరద ఉధృతి నిదానంగా తగ్గుతూ వస్తుంది. విఆర్ పురం వద్ద తగ్గుతున్న గోదావరి చాలా నిదానంగా తగ్గుతుంది. ఇదిలా ఉండగా గోదావరి వరద ప్రభావంతో మండలంలోని తుష్టివారిగూడెం రామవరం గ్రామాల మధ్య, చింతరేగుపల్లి కన్నాయిగూడెం గ్రామాల మధ్య, పోచవరం ఇప్పురు గ్రామాల మధ్య, శ్రీ రామగిరి సీతంపేట గ్రామాల మధ్య, వడ్డీగూడెం వడ్డీగూడెం కాలనీ గ్రామాల మధ్య వరద ఉధృతి రోడ్లపై నుంచి ఇంకా ప్రవహిస్తుంది, దీంతో దాదాపు 40 గ్రామాలు జలదిబ్బంధంలో మగ్గుతూ ఆయా గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఈ మేరకు అప్రమత్తమైన అధికారులు రోడ్లను నిర్బంధించిన వరద ఉధృతి దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను దాటించేందుకు నాటు పడవలను ఏర్పాటు చేశారు. అలాగే వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెండు లాంచీలను కూడా సిద్ధం చేశారు. జలదిగ్బంధంలో ఉన్న శ్రీరామగిరి, చింతరేవుపల్లి, వడ్డీగూడెం, వడ్డీగూడెం కాలనీ గ్రామాలవద్ద ప్రభుత్వ వైద్యశాల వారి ఆద్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ గిఫ్ట్ అన్న మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోమాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మరియు మున్సిపల్ కమిషనర్ ఏ కనకారావు వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ ఆధ్వర్యంలోపిఠాపురం టౌన్ పదోవ వార్డులో మిరపకాయల వీధిలో గల మారెమ్మ తల్లి అమ్మవారు ఆలయం వద్ద గల పెన్షనర్స్ కి ఇంటింటికి వెళ్ళి అధికారులతో కలిసి ఆ వార్డు నాయకులను కలుపుకుని పెన్షన్ పంపిణి చేసారు. అనంతరం ఎన్ డి ఏ కూటమి పేద మధ్య తరగతి వారికీ సూపర్ గిఫ్ట్ ఇచ్చినది. సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన, తగ్గించన జి ఎస్ టి రేట్లు. రోజు వారి ఉపయోగించే అనేక వస్తువులపై జీరో శాతం లేదా 5 శాతం జి ఎస్ టి ఇప్పుడు ప్రధానంగా రెండు పన్ను స్లాబ్స్ మాత్రమే. దీని వలన ప్రతీ కుటుంబానికి 15 వేలు వరకూ ఆదా వ్యాపారస్తులకు అమ్మకాలు పెరుగుదల ఉంటుంది, ఈ పద్దతి సులభతరమైన జి ఎస్ టి పద్దతి, పన్ను తగ్గింపుతో ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానం అని అన్నారు. 99% వస్తువులు మరియు సేవలపై పన్ను రహితం లేదా కేవలం 5% లేదా 18% జి ఎస్ టి మాత్రమే ... అయితే కేంద్రం జీఎస్టీ శ్లాబులను ఎత్తేయడం, కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్లప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేకూరే ప్రయోజనాలను, ఆర్థికంగా వచ్చే లాభాలను ప్రచారం చేసేందుకు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేదీ వరకు 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్, వార్డు ప్రెసిడెంట్ సందిన నందిబాబు మరియు కోరుప్రోలు శ్రీనువాస్, సురవరపు సుబ్బారావు, పిల్లి చిన్న, నామ దొరబాబు, మొల్లి మరిడి రాజు, దాసం ప్రసాద్, రావుల రమేష్, కర్నాసుల రాజా, మాజీ కో ఆప్షన్ మెంబెర్ జాన్ బాషా, ఇమ్మిడిశెట్టి సోనబాబు, మాజీ కౌన్సిలర్ పొన్నాడ గంగాభవాని, పుణ్యమంతుల మూర్తి, ఎర్రంశెట్టి శ్రీనువాస్, శివాల పాపారావు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సీనియర్ సిటిజన్స్ డే నిర్వహణ.

### ముఖ్య అతిథిగా హాజరైన సిఐ వై ఆర్ కె శ్రీనివాసరావు

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట.



బుధవారం కాకినాడ జిల్లా జగ్గంపేటలో స్థానిక పెన్షనర్స్ భవనం నందు అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన పెన్షనర్ల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సి. ఐ. వై ఆర్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నద ని, వృద్ధులైన తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత తమ సంతానం పై ఉంటుందని, ఎవరైనా వారిపట్ల అమానుష్యం గా ప్రవర్తించి నట్లయితే వారికి శిక్ష తప్పదని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు సక్రమంగా వినియోగించుకోవాలని , మరిన్ని సదుపాయాలు కలుగజేయాలని కోరిరి ఈరోజు వృద్ధుల దినోత్సవం సందర్భంగా పేదలకు , వృద్ధులకు సుమారు 50 మందికి దుప్పట్లు , భోజనం ప్యాకెట్స్ , ఫ్రూట్స్ మొదలైనవి సిఐ వై ఆర్ కె శ్రీనివాసరావు అందజేసిరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్రంలోనే బలమైన శాఖ అని చక్కటి కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతు న్నారని , పెన్షనర్లకు అనేక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు . అధ్యక్షులు తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా మేము ఘనంగా వృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని అందుకు సంఘ సభ్యులు అందరూ కూడా సహకరించారని , భవిష్యత్తులో ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం సిఐ వై ఆర్ కె శ్రీనివాసరావు చేతుల మీదుగా 80 సంవత్సరాలు పైబడిన సీనియర్పెన్షనర్స్ రెడ్డి సుబ్బారాయుడు, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ , మార్నీడు సత్యనారాయణ , బోడా సోమరాజు , గొట్టుముక్కల పాపరాజు , బురాన్ సాహెబ్ గార్లను సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లు పడాల వీర వెంకట సత్యనారాయణ , మొగలి రామలింగేశ్వరరావు, గోన చక్రరావు , చింతల సత్యనారాయణ, హెచ్ వి ఆర్ జోషి , సిహెచ్ సూర్య ప్రకాశరావు , ఇళ్ల బుద్దాజీ ,పసగడుగుల బాబూరావు , వి. గంగాధర్ , కొత్త నాగ పండు , జి. కుమార్ పెన్షనర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గిరిజనేతర భూ నిర్వసితులకు రక్షణ కల్పిస్తూ సబ్ కలెక్టర్ ఆదేశాలు హర్షణీయం ( అఖిలపక్షం )

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గత రెండు నెలలుగా పరిహారం 1లక్ష 15 వేల నష్టపరిహారం పొందిన భూములను సిపిఎం గిరిజన సంఘం భూ ఉద్యమం పేరుతో పేదల భూములను ఆక్రమించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయమై అఖిలపక్ష కమిటీగా ఏర్పడి ప్రభుత్వం దృష్టికి తెలపగా 22/09/25 తేది (గత నెల) నిర్వశిత భూములను సిపిఎం గాని ఇతర ఎవరైనా ఆక్రమించడం చట్ట విరుద్ధం నేరం. ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ చింతూరు వారు ఆదేశాలు జారీ చేసినందుకు హర్షిస్తున్నామని అఖిలపక్షం తెలిపింది. బుధవారం మండల కేంద్రం విఆర్ పురంలో అఖిలపక్ష కమిటీ తరపున సబ్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు కాపీని ఇస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు. బిజెపి టిడిపి వైసిపి జనసేన సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో సెక్షన్ 38/1, 38/2,4/4 ప్రకారం నిర్వసిత రైతులకు పూర్తి ప్యాకేజీ ఇచ్చి ఇక్కడి నుంచి తరలి వెళ్లే వరకు వారికి హక్కు ఉంటుందని,అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ -పాయం వెంకయ్య ( మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి) ముత్యాల రాంబాబు (మండల అధ్యక్షులు) సోంది నాగేశ్వరావు( ఎస్టీ మోర్చా డివిజన్ నాయకులు) ఉయిక రత్తయ్య (మండల సెక్రెటరీ) కడుపు వెంకటరమణ ( సీనియర్ నాయకులు) గూటల రాంబాబు (సీనియర్ నాయకులు) బొర్రా కామేశ్వరి (జిల్లా కార్యదర్శి) కరక పవన్ కుమార్ (కూనవరం మండల అధ్యక్షులు) వైసీపీ- మాదిరెడ్డి సత్తిబాబు (మండల అధ్యక్షులు) మాచర్ల గంగయ్య (రాష్ట్ర కమిటీ) బొడ్డు సత్యనారాయణ (జిల్లా కమిటీ) చిక్కల బాలకృష్ణ (జిల్లా అధికార ప్రతినిధి) మోడంనరేష్ (మండల కమిటీ క్రియాశీలక సభ్యుడు) టీడీపీ- వాళ్ల రంగారెడ్డి (జడ్పిటిసి), ముత్యాల రామారావు (మాజీ జడ్పిటిసి ) బొర్రా నరసింహారావు, ముత్యాల శేఖర్, సిపిఐ- జుత్తుక సూర్యచంద్రరావు (సీనియర్ నాయకులు) కర్నాటి రాంబాబు (సిపిఐ సెక్రెటరీ), తోటకూరి శ్రీను, శివగిరి కామేశ్వరావు, జనసేన- ములకల సాయి కృష్ణ (మండల అధ్యక్షులు) బాగుల ప్రమీల రాణి (మహిళా అధ్యక్షురాలు) వాగుల అంజనరావు (కార్యదర్శి), ముంజపు సాయిరాం (యూత్ ప్రెసిడెంట్) మాచర్ల వేణు బాబు (సహాయ కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ మద్యపానం నిషేధమే గాంధీకి ఇచ్చే ఘన నివాళి




ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో పిఠాపురం మహాత్మ జాతిపిత గాంధీ జయంతి ని పురస్కరించుకుని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బంగారం రావి చెట్టు సెంటర్ వద్ద గాంధీ పుట్టిన దేశంలో బ్రాందీ వద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ స్ఫూర్తితో నేటి తరం మద్యం,మాదకద్రవ్యాలకు స్వయనిషేధం ప్రకటించుకోవాలని అన్నారు. ప్రజల మాన,ప్రాణాలకు ముప్పు తెచ్చి మద్యం, మాదకద్రవ్యాలను నేడు ప్రభుత్వాలు ఆదాయవానరులుగా చూస్తున్నారు అని అన్నారు. సంపూర్ణ మద్యపాన వ్యతిరేక ప్రచార ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచారం కమిటీ సభ్యులు వనపర్తి సూర్యనారాయణ, కరణం విశ్వనాథం, మిరియాలు చంటి, లతా రత్నం, పిల్లి సోమరాజు, గుర్రాల ప్రసాద్, సిహెచ్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల ఊరేగింపులో మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



దేవీ నవరాత్రుల ఊరేగింపులో మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దు అని, స్తానిక ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం ఎస్ఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ దేవీ నవరాత్రుల సందర్భంగా ఊరేగింపు, నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కమిటీ సభ్యులుదని, నిమర్జనం సమయంలో ఎవరు కూడా మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దని, కూనవరం, విఆర్ పురం మండలంలో అధిక వరదల దృశ్య సాయంత్రం 6 గంటలకు లోపు నిమజ్జనాలు పూర్తి చేయాలని కోరారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాభూమి గండేపల్లి.

మండల కేంద్రమైన గండేపల్లి లో ఒక ఫోటోగ్రాఫర్ (భాస్కరుని రంగబాబు) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనలో తోటి ఫోటోగ్రాఫర్లు 78,600 వదిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఫోటోగ్రాఫర్ల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు పోసిన వీరేంద్ర ( బుజ్జి) మరియు సభ్యులు డాగురె సురక్ష పథకం కింద 58600 స్థానిక ఫోటోగ్రాఫర్లు యూనియన్ గండేపల్లి వారు 20000 ఆర్థిక సహాయాన్ని మృతిని కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వీరేంద్ర మాట్లాడుతూ రంగబాబు ఫొటోగ్రాఫర్ గా ఎన్నో సేవలు అందించారని అందరి తోటి కలిసిమెలిసి మెలిగే వారిని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం యూనియన్ సభ్యులు మరియు గండేపల్లి యూనియన్ అధ్యక్షులు రాంబాబు సెక్రటరీ కృపావరం యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## ఏలేశ్వరం మండల విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు సోలాపూర్ దుప్పట్లు,భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షుడు ఉడత రామచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సుమారు 40 వృద్ధులకు సోలాపూర్ దుప్పట్లను,భోజనం ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింద న్నారు. .వృద్ధులకు దుప్పట్లు భోజనాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడు ఉదగిరి సోమరాజు, అధ్యక్షుడు ఉడత రామచంద్రరావు, సెక్రెటరీ ఏబీవీ ప్రసాద్,ఉపాధ్యక్షుడు పుల్లయ్య, జాయింట్ సెక్రెటరీ విల్సన్ బాబు, సభ్యులు జహురుద్దీన్,ఎండి ఇబ్రహీం ఖాన్, జోగిరాజు,బీరక విశ్వనాథం తదితర విశ్రాంతి ఉద్యోగులు, వృద్ధులు పాల్గొన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

### - రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుభాకాంక్షలు

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరి కుటుంబానికి విజయాలు వరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలను మంత్రి, జిల్లా కలెక్టర్ తెలియజేశారు. విజయదశమి పండుగ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబాలకు ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## వేరుశనగలో పంటకోత ప్రయోగాలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలోని మంగళమడక రెవిన్యూ పొలంనందు బుధవారం వేరుశనగలో అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. రైతు ఏసురత్నం కు చెందిన సర్వే నంబర్ 353, గోపి నాయక్ చెందిన సర్వేనెంబర్ 383-6 లో సాగుచేసిన వేరుశనగ పంటలో సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ రాజేంద్రనాయుడు ప్రయోగాలు చేపట్టారు. ఇందులో యేసు రత్నం పొలంలో 2.200 కిలోలు, గోపి నాయక్ పొలంలో 2.850 కిలోల చొప్పున దిగుబడి వచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోహర్ నాయక్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అంజిబాబు, ఎంపీఈఓ నాగరాజు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రత్యూష పలువురు రైతులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం మండలంలో పర్యటించిన మాజీమంత్రి పల్లె



ప్రజాభూమి, బుక్కపట్నం

బుక్కపట్నం మండలంలోని యాదాలంకపల్లి, మారాల, పాముదుర్తి, కృష్ణాపురం పంచాయతీల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వృద్ధులకు వికలాంగులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల గూర్చి ప్రజలు కార్యకర్తలతో మాట్లాడి తెలుసుకున్నారు. పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి ఒకటో తారీకునే కచ్చితంగా పంపిణీ చేయాలని సచివాలయ కార్యదర్శులకు సూచిస్తూ గ్రామంలోని రచ్చ కట్టల వద్ద మాట్లాడుతూ... సూపర్ సిక్స్ హామీల్లోని ప్రధాన పథకాలు దిగ్విజయంగా అమలు చేయడం జరుగుతుందని, జీఎస్టీ 2.0 తో ప్రజలకు సేవింగ్స్ అవుతున్న వాటి గురించి వివరించారు. ఎన్ఆర్ఈజీఎస్ తో పండ్ల తోటల పెంపకం, రైతులకు బిందు, తుంపెరసేద్దానికి ప్రభుత్వం ఇస్తున్న 90 శాతం సబ్సిడీలు ఉపయోగించుకోవాలని కోరారు. యాదలంకపల్లెలో కొత్త పెన్షన్లు, సిసి రోడ్ల కావాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి గంగాధర, మారాల సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్ అప్పస్వామి, ముత్తులూరు ఆంజనేయులు, హరి, మాజీ సర్పంచులు నారాయణస్వామి, సంజప్ప, చెరువు సంఘం అధ్యక్షులు నాగరాజు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, అనంతపురము



చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. దుష్టశక్తుల మీద దైవ శక్తుల స్ఫూర్తిదాయక విజయమే దసరా పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలందరికీ సుఖ శాంతులు, సిరి సంపదలను దుర్గామాత ప్రసాదించాలని అభిలషించారు. ప్రతి ఇంట సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరిసేలా జగన్మాత దీవెనలు లభించాలని ఆకాంక్షించారు.

## కొండూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మండల టిడిపి నేతలు పంపిణీ చేశారు. రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ జయప్ప, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, కొండూరు సర్పంచ్ సిద్ధార్థ, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగులకు లాగానే వృద్ధులకు, వితంతువులకు, వ్యాధిగ్రస్తులకు ఇంటి దగ్గరే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అర్హులకు కూడా పలువురికి పెన్షన్లు రాలేదన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాలను అమలు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, సిద్ధ లింగప్ప, వెంకటేష్, తిరుమలేష్, మూర్తి, జయరాం, ప్రసాద్, అనిల్, గోవిందులతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుపై సంబరం

### నగరంలో క్లాక్ టవర్ నుంచి సప్తగిరి వరకు రైతన్నల ట్రాక్టర్ ర్యాలీ

ప్రజాభూమి, అనంతపురము



ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం జీఎస్టీ తగ్గింపుపై అనంతపురం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి అందర్నీ ఆకర్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో ఈ ప్రదర్శన సాగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పచ్చ కండువాలతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు వల్ల అత్యధికంగా ప్రయోజనాలు పొందుతున్నది వ్యవసాయ రంగం అన్నారు. ఈ ఐదారు రోజుల్లోనే వందల సంఖ్యలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారన్నారు. గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గించడంతో రైతులు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో డ్రిప్పుపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. అందులో 2.5శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేస్తే.. కేవలం వందరోజుల్లో కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులు పెంచారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని.. ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### -మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణిస్తాం

### -శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నేరాలను అదుపు చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పేర్కొన్నారు. చిన్నపిల్లలు, మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలు ఎస్పీ నిర్వహించారు. తొలుత స్టేషన్ ఆవరణం, స్టేషన్ లోని రిసెప్షన్, లాకప్, మహిళా హెల్ప్ డెస్క్ ,కంప్యూటర్ గది, రైటర్ రూంలను పరిశీలించారు. అదే విధంగా వన్ టౌన్ సర్కిల్, పోలీసు స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల నిర్వహణ ఎలా అమలవుతుందని, గత సంవత్సరంలో స్టేషన్ పరిధిలో ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎన్ని కేసులలో నిందితులకు శిక్షలు పడ్డాయి, ఎక్కువగా ఎలాంటి నేరాలు, ఏ ఏ ప్రాంతాలలో జరుగుతున్నాయి, రోడ్ ప్రమాదాలు తదితర విషయాలపై జిల్లా ఎస్పీ స్టేషన్ అధికారులతో ఆరా తీశారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదయిన హత్యలు, దొంగతనాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగిన నేరాలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్ తదితర దస్త్రాలను క్షుణంగా పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వివిధ రకాల షీట్ లోని ముద్దాయిలపై ఉన్న కేసుల ప్రస్తుతం పరిస్థితి, ఆ కేసుల్లో దర్యాప్తు, అరెస్ట్, కోర్టులో పెండింగ్ వున్న కేసులు వాటి స్థితి గతులపై పోలీస్ అధికారులను ఆరాతీసి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. దొంగతనాల కేసుల్లో సొత్తు రికవరీ శాతం పెంచాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు కట్టడి చేయాలని, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహనా కల్పించాలని, పాత/కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి నేరవృద్ధిని తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రోజు రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. తమ పరిధిలో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా , మద్యం త్రాగి డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషన్ల సిబ్బందితో మాట్లాడి వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిధ ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, ఫిర్యాదులు ప్రత్యేక దృష్టి సారించాలని, డయల్ 112కు కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కేవి మహేష్,సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన పేద ఆర్య వైశ్య విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ...

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నివసిస్తున్న ఆర్యవైశ్య పేద విద్యార్థిని, విద్యార్థులకు అనంతపురం జిల్లా ఆర్యవైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఉన్నత చదువులకై స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-2026 గాను శ్రీ సత్య సాయి జిల్లా మరియు అనంతపురం జిల్లాలో నివాసం ఉంటున్న పేద ప్రతి భా వంతులైన ఆర్యవైశ్య ప్రొఫెషనల్ విద్యార్థిని, విద్యార్థులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నామని అనంతపురం జిల్లా వైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ సుధాకర్ మరియు కార్య దర్శి సి చంద్రమోహన్ గుప్తా సంఘ ట్రెజరర్ ఈరింటి విశ్వేశ్వరయ్య లు ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని విద్యార్థిని విద్యార్థులు తమ దరఖాస్తులను అక్టోబర్ 10వ తారీఖు లోపల అనంతపురం ఆర్యవైశ్య హాస్టల్లో ఉన్న ఆర్యవైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీకి ప్రత్యక్షంగా అందించాలని తెలిపారు. దరఖాస్తులను పిడిఎఫ్ డౌన్లోడ్ చేసుకొని అన్ని వివరములు దరఖాస్తు లో పేర్కొన్న విధంగా షరతులతో పాటు పూర్తిచేసి జిల్లా వైశ్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయం నందు అక్టోబర్ 10వ తారీఖు లోపల అందించాలన్నారు. ఈ రుణాలను ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు మాత్రమేనని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గతంలో ఈ సొసైటీలో రుణం తీసుకొని తిరిగి చెల్లింపు చేయని విద్యార్థులకు హామీ ఇచ్చిన గ్యారెంటీ దారుల గ్యారెంటీ ఇప్పుడు అంగీకరించబడవని తెలుపుతున్నారు. మరిన్ని వివరాలను తెలుసుకోవడానికి 8309836035 ఫోన్ నెంబర్ కు సంప్రదించాల్సిందిగా అనంతపురం జిల్లా వైశ్య ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీరామ్ సుధాకర్ మరియు కార్య దర్శి సి చంద్రమోహన్ గుప్తా సంఘ ట్రెజరర్ ఈరింటి విశ్వేశ్వరయ్య, కమిటీ సభ్యులు కోరడం జరిగింది. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 8309836035.

## ఆస్తానా-ఏ-హజరత్ మహబూబ్ సుబహాని 47వ ఉరుసు మహెూత్సవ వేడుకలు: అధ్యక్షులు నాసీర్ అహ్మద్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఆస్తానా-ఏ-హజరత్ మహబూబ్ సుభాని రహం 47వ ఉరుసు మహెూత్సవ వేడుకలు ఈనెల మూడవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాసిర్ అహమ్మద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మూడవ తేదీ శుక్రవారం గంధము,నాలుగవ తేదీ శనివారం ఉరుసు,ఐదవ తేదీ ఆదివారం జి ఆర్ రత్ అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల మూడవ తేదీ శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు గంధమును ఎక్కించబడునని తెలిపారు.ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు జమీర్ అహ్మద్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, తెలుగుదేశం నాయకులు సంధ రాఘవ,షీలా మూర్తి,మునిసిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం,ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారి సయ్యద్ ముస్తాక్ అహ్మద్ హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లేట్ షేక్ అబ్దుల్ అజీమ్ భాష కుటుంబ సభ్యుల నడుమ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నాలుగవ తేదీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున హిందూ మహమ్మదీయ సోదరీ సోదరీమణులందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం

### -వైకాపా డిజిటల్ బుక్ ఆవిష్కరణలో నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పడే కష్టాలను బాధలను డిజిటల్ బుక్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు పెట్టే ఇబ్బందులను ఈ డిజిటల్ బుక్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు బదిలీ అయినా, రిటైర్డ్ అయినా వదిలే ప్రసక్తే లేదన్నారు. కూటమి నాయకుల అన్యాయాలకు, అక్రమాలకు గురైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆవేదన ఈ డిజిటల్ బుక్ ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి చేరుతుందని తెలిపారు. డిజిటల్ బుక్ జగన్ కార్యకర్తలకు ఇచ్చిన ఒక రక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, సీనియర్ నాయకులు బాలాజీ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లాల అనుబంధ విభాగాల నాయకులు, మండల కమిటీ సభ్యులు, వివిధ విభాగాల మాజీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి పెన్షన్ మంజూరు

### -పంపిణీ చేసిన వార్డు కౌన్సిలర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన చంద్రశేఖర్ కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నాడు. పలుమార్లు ప్రభుత్వ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుల నవీన్ దృష్టికి రావడంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మున్సిపల్ అధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లారు. చంద్రశేఖర్ కు పెన్షన్ మంజూరుకు అవసరమైన అన్ని అర్హతలు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద రూ.10వేల పెన్షన్ మంజూరు చేసింది. దీంతో బుధవారం దుర్గా మంజుల నవీన్ బాధితుడికి పెన్షన్ ను అందజేశారు. పెన్షన్ మంజూరు కావడం పట్ల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు ప్రభు త్వానికి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గ నవీన్, ప్రసాద్, సురేంద్ర, అబ్దుల్ అలీం, చంద్రయుడు, వార్డు కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని గా లేపాక్షి దుర్గమ్మ

ప్రజాభూమి, లేపాక్షి



ప్రపంచ పర్యాటక క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గమ్మ బుధవారం భక్తులకు మహిషాసుర మర్దిని గా దర్శనమిచ్చింది. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని మహిషాసుర మర్దిని గా అలంకరించారు. దుర్గాదేవికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కరణం రమా నందన్ మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాలు గత ఏడాది కంటే ఈసారి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శనం చేసుకున్నారన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయంలో సులభ దర్శనానికి ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసింహా మూర్తి, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఈడిగ రమేష్ లతోపాటు ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చదరంగంలో అంతర్జాతీయ ఫీడ్ రేటింగ్ సాధించిన భవ్య సహస్ర

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బెంగళూరులో గత నెల 21న జరిగిన నాల్గవ చెస్ అండ్ మేట్ ఆల్ ఇండియా ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ లో హిందూపురం పట్టణానికి చెందిన విద్యార్థిని భవ్య సహస్ర ఉత్తమ ప్రతిభ కనబరిచింది. టోర్నమెంట్ లో విద్యార్థిని అంతర్జాతీయ ఫిడే చెస్ రేటింగ్ 1427 సాధించింది. విద్యార్థిని ప్రతిభ పట్ల చెస్ కోచ్ ఆరీఫుల్లా ఆమెను బుధవారం అభినందించారు. ఫిడే రేటింగ్ చెస్ క్రీడాకారుడి బలాన్ని ప్రతిబింబించేదని, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి ఈ రేటింగ్ ఉపయోగపడుతుందని చెస్ కోచ్ తెలియజేశారు. అంతర్జాతీయ ఉమెన్ గ్రాండ్ మాస్టర్ కావాలని తన లక్ష్యమని విద్యార్థిని భవ్య సహస్ర తెలియజేశారు.

## వీరభద్రాలయంలో అన్నదానం

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం టిడిపి నాయకులు ఈడిగ రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, లేపాక్షి ఎంపీటీసీ లలితమ్మ జయప్పలు ప్రారంభించారు. దుర్గాదేవి, వీరభద్ర స్వాములు దర్శనానికి విచ్చేసిన పర్యాటకులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో లేపాక్షి చెరువు అధ్యక్షులు సిటీ ఆంజనేయులు తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

గురువారం , 2 అక్టోబర్, 2025


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలోని విజయ హైస్కూల్ లో 1992-1995 మధ్య విద్య నభ్యసించిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు బయాలజీ అబ్బవరం పెద్దిరెడ్డి,స్కూల్ డైరెక్టర్ విజయలక్ష్మి ,హిందీ పండిట్ షఫీ, రామయ్య, సోషల్ రామచంద్రా రెడ్డి, ఇక్బాల్, ఇంగ్లీష్ షఫీ, తెలుగు రామ బ్రహ్మము లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేసిన ఉద్యోగాలను వ్యాపారాలను గురించి మాట్లాడుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చంద్ర బాలి రెడ్డి, శివయ్య,పాపయ్య, ఎస్ శ్రీనివాసులు, కేవీ సుబ్బన్న, నాగేశ్వర్ రెడ్డి ఖాజావలి ,హాఫీజ్, శ్రీకాంత్ మరియు పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



విజయదశమి సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. గురువారం విజయదశమి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగకు ప్రతీక అని దసరా నవరాత్రుల్లో భాగంగా చివరి రోజున విజయదశమి పండుగ జరుపుకుంటారనీ తెలియజేశారు. ప్రతి ఇంటిలో ఐకమత్యం, ప్రేమాభిమానాలు పెరగాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. దేవి మాత కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని దాసరి రవిశంకర్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుధ పూజా కార్యక్రమం



ప్రజాభూమి, పులివెందుల


విజయదశమి పర్వదినం సందర్భంగా పులివెందు ల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అనన్య ల చేతులమీదుగా ఆపరేషన్ థియేటర్ లో దుర్గామాత పూజ ,ఆయుధ పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెం దుల నియోజకవర్గం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ పూజా కార్యక్ర మం లో ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సుహాసిని,శిరీష, రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెడ్ నర్స్ లు, నర్స్ లు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల జీవన ప్రమాణాలు , ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వ నిర్ణయం

### పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జిఎస్.టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు పనిముట్లపై గతంలో ఉన్న 13% జీఎస్టీ నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగింది అన్నారు.ఇందులో ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు ,వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు అదే విధంగా ఆక్వా కల్చర్ పరికరాలు పాల క్యాన్లు ,12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జిఎస్టి తగ్గించ డం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయ కంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసా యం అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ రకాల వస్తువులు వాటిపైన విధించే జీఎస్టీ వివరాలు, తగ్గించిన జిఎస్టి ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతు లకు వివరించారు. ప్రస్తుతం తగ్గిన జిఎస్టి ప్రకారం కొనుగోలు చేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే జీఎస్టీ అధికారులను సంప్రదించాలని తెలిపారు.స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వారు కొనుగోలు చేసే సామర్థ్యం పెంచే దిశగా అధిక దిగుబడులు సాధించే దిశగా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి వారి ఆదాయం పెరిగే దిశగా అవగాహన కల్పిస్తామని రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ ట్రాక్టర్లు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు వాటి ధరలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి ,మహీంద్ర ట్రాక్టర్ కంపెనీ ప్రతినిధులు రైతులు , ఎరువుల దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి జిల్లా ప్రజలకు బుధవారం దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరు పుకోవాలని అన్నారు. ఈ విజయదశమి పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని కోరుటుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని,అన్ని వర్గాలవారు సుభిక్షం గా, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు.

## ఓట్ల చోరీని అరికట్టాలి: మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల(లింగాల)



ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేసి ఓట్ల చోరీని, ఓటర్ల జాబితాలో అవకతవకలను అరిక ట్టాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.బుధవారం లింగాల మండలం చిన్నకుడాలలో లింగాల మండలాధ్యక్షులు ఎం. శివశంకర్ రెడ్డి, ఆధ్వర్యంలో పులివెందుల నియో జకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలంటే ఏదో ఒక వ్యవస్థ అవసరమని, అందు లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశాని కి అనుకూలంగా ఉంటుందని మన రాజ్యాంగ నిర్మాతలు మనకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇచ్చారని అన్నారు .పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణవాయువు అని ,అటువంటి ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని వారన్నారు. దురదృష్టవశాత్తు ఓటరు జాబితా తప్పుల తడకగా తయారు అయిందని ,ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందని, సైక్లింగ్ ,రిగ్గింగు, దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .బిజెపికి అనుకూలంగా లేని చోట్ల వ్యతిరేకంగా పడ తాయని ఓటును ఓటరు జాబితాల నుండి తొలగించడం ,బిజెపికి అనుకూలంగా ఉంటుందని అనుకున్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించడం పరిపాటి అయిందని వారు అన్నారు. .ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో అటు టిడిపి, ఇటు వైకాపా ఓటుకు 5000 రూపాయలు పంచడం అందరికీ తెలిసిన విషయమే. దీనివలన ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారింది ఎన్నికల కమిషన్ నియామకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతల్లోకి పోయింది.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ,రాజ్యాంగ పరీక్ష కోసం కాంగ్రెస్ పార్టీ ఈ విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో సంతకాల సేకరణ ఉద్యమం దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నగర అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి,జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు చంద్రబాబు,వినయ్,విజయ్, ఆదిల్,హర్ష ,బాషా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ ఆశయాలు ప్రధాని నరేంద్రమోడీ తోనే సాధ్యం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బీజేపీ నాయకులతో కలసి వైయస్సార్ మెమోరియల్ పార్కులో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలు దేశ ప్రధాని నరేంద్రమోడీ తోనే సాధ్యమౌతాయని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛత కోసం శ్రమదానం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 2014 లో దేశ ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత దేశంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టాలని ప్రజలను కోరడం జరిగిందని తెలిపారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన భారత్ ను ఆవిష్కరించాలన్న మహాత్ముని కలలను నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఓ ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ లక్ష్మి వృషబాచలేశ్వర దేవస్థానం పాలక మండలి సభ్యులు ఎన్.సునీల్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగలచంద్ర, ఎర్రబోయిన రవియాదవ్ పాల్గొన్నారు.

పులివెందుల నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను విస్మరించిన వైఎస్ జగన్

## నాయకులకు,కార్యకర్తలకు పూర్తి భరోసా ఇవ్వాలి

### పులివెందులకు సమర్థవంతమైన ఇంకొక నాయకుడు కావాలి

### రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు)

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గ నాయకులను కార్యకర్త లను వైఎస్ జగన్మోహన్ రెడ్డి విస్మరించడంతో ఓటమిపాలయ్యారని, గత 40 సంవత్సరాలుగా బోయలు దేవుని పల్లకి ఏ విధంగా మోసారో అంత కన్నా ఎక్కువగా వైయస్ కుటుంబాన్ని నియోజక వర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు, మోసారని రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు) అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను విస్మరించడంతోనే నిన్న జరిగినటువంటి జడ్పిటిసి ఎలక్షన్లలో ఘోర పరాభరవం చెందడానికి కారణమన్నారు. పులివెం దులలో నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చే నాయకుడే లేరన్నారు. ఒక ఊరి నుండి మరొక ఊరికి పసల పోలిగాడు అన్నట్లు వేరే ఊరు వాళ్ళు వచ్చి పులివెందులలో ఓట్లు వేసుకుంటుంటే గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులు కూడా బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారన్నా రు. అదే నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చి ఉంటే బయటి ఊరు వాళ్ళు తిరిగి వారి ఊరికి వెళ్లేవారు కాదని ఆయన అన్నారు. ఇక్కడ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తున్నాడని.ఎన్ని పనులను ఆయన ఒక్కడే చూసుకుంటాడని ఇక్కడ మీ కుటుంబం నుండి ఇంకొక నాయకుని తయారుచేసి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండే విధంగా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులే కేసులకు భయపడి బయటకు రాలేక పోయారన్నా రు. అదే జగన్మోహన్ రెడ్డి నాయకులకు కార్యకర్తల కు పూర్తి భరోసా ఇస్తే వారంటే ఏమిటో నిరూపించు కుంటారన్నారు. ఇప్పటికే నాయకులు కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోయి ఉన్నారన్నారు. వచ్చే మున్సిపాలిటీ పంచాయతీ ఎన్నికల కైన వైయస్ కుటుంబం నుండి ఇంకొక నాయకుని వెలుగులోకి తీసుకొస్తే ఎంపీ అవినాష్ రెడ్డికి తోడుగా కూడా ఉంటారన్నారు. అలానే వదిలేస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పులివెందుల పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే మున్సిపల్ పంచాయతీ ఎన్నికల గురించి గ్రామాల లో పట్టణాలలో చర్చనీయాంశంగా మారాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మేలుకొని నాయకులను కార్యకర్తలను దగ్గరకు తీసుకొని వారికి భరోసా ఇవ్వాలని ఆయన కోరారు..

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పోరుమామిళ్ల యందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 10వ రోజు బుధవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారం అత్యంత వైభవంగా దర్శించబడింది. ఉదయము మహిళా మండలి వారు లలితా సహస్ర పారాయణం చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమమునకు 4గంటల నుంచి రాత్రి 7.00గంటల వరకు నూట ఇబ్బంద్రు నగరం వారు దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం 5గంటల 30 నిమిషాల నుంచి 6గంటల వరకు కన్యక పూజ మహిళా మండలి ఆధ్వర్యంలో నవదుర్గ పూజ కార్యక్రమంజరిగింది ఈ కార్యక్రమం లు ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## పోరుమామిళ్ల పంచాయతీలో జరిగిన అభివృద్ధి జనసేన కార్యకర్తకు కనిపించడం లేదా?

### తీవ్ర స్థాయిలో ధ్వజం ఎత్తినతెలుగుదేశం నాయకులు

### నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ షరీఫ్

ప్రజా భూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు 70% వీధులో సిమెంట్ రోడ్లు సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు నిర్మించారు. మెయిన్ రోడ్డు మరమ్మతుల కారణంగా పైపులు పగిలిపోవడంతో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే పైప్లైన్ మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేసిన సర్పంచ్ యనమల సుధాకర్, అది అభివృద్ధి కాదా..పంచాయతీలోని పూల వీధి బెస్తవీధి, తంబాబావి వీధి, బలిజ కోట వీధుల్లో సిమెంట్ రోడ్డు నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన సర్పంచ్ పై స్థానిక జనసేన కార్యకర్త కనీస అవగాహన కూడా లేకుండా గ్రామపంచాయతీ లో అభివృద్ధి శూన్యమని స్టేట్మెంట్ ఇవ్వడం పై కండ్లు ఉండి కూడా కనిపించవా ? పోరుమామిళ్ల పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ షరీఫ్ తీవ్రంగా విమర్శించారు. పంచాయతీలో అనేక వీధుల్లో సర్పంచ్ సిమెంట్ రోడ్లు నిర్మించారాని ఆ అభివృద్ధి జనసేన కార్యకర్త అయిన శీలంశెట్టి లక్ష్మయ్యకు కనిపించడం లేదా ?అని వారు ప్రశ్నించారు. కాపు వీధిలో వర్షానికి నిలిచిన నీటిలో నిలబడి ఆ రోడ్డు పంచాయతీ కి వస్తుందా జిల్లా పరిషత్ కు సంబంధించిందా అని తెలియకుండా ఫోటోకు ఫోజులిచ్చి స్టేట్మెంట్ ఇవ్వడం అతని అజ్ఞానమని వారు పేర్కొన్నారు. కాపు వీధిలో ఉన్న రోడ్డు రామాయపల్లి వరకు జిల్లా పరిషత్ కు చెందినవి వాటి మరమ్మత్తులు గాని నూతనంగా నిర్వహించడం కానీ జిల్లా పరిషత్ చేయాల్సిన పని అని పంచాయతీ సంబంధం లేదన్నారు. ఈ విషయాలు కూడా తెలుసుకోకుండా జనసేన కార్యకర్త లక్ష్మయ్య విమర్శించడం కళ్ళు ఉండి కూడా తెలుసుకోలేని వ్యక్తి అని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని విమర్శించాలని వారి పేర్కొన్నారు గ్రామంలో ఉండకుండా ఎక్కడో తిరుగుతూ అప్పుడప్పుడు వచ్చి విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిన్నం ప్రసాద్ వార్డు నెంబర్ దర్వేష్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెక్స్ట్ జీఎస్టీ - 2.0 వ్యవసాయ రంగానికి ఊరట: కీలకంగా మారిన కొత్త జీఎస్టీ నిర్ణయాలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రవేశపెట్టిన నెక్స్ట్ జీఎస్టీ - 2.0 వ్యవసాయ రంగానికి బూస్ట్ ఇవ్వనుందని మండల వ్యవసాయ అధికారిణి ఎన్. మంజుల రాణి పేర్కొన్నారు. బుధవారం ఒంటిమిట్ట మండలం ఆర్ఎస్కే ప్రాంగణంలో నిర్వహించిన నెక్స్ట్ 2.0 ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గీతాదేవి, ఎంపీడీవో, వెటర్నరీ, హార్టికల్చర్, సెరికల్చర్, ఏపీఎంఐపీ విభాగాల మండల అధికారులు పాల్గొన్నారు. నూతన జీఎస్టీ విధానం వ్యవసాయం, జౌళి, ఎరువులు, మత్స్య పరిశ్రమ, తేనెటీగల పెంపకం, సోలార్ పరికరాలు, ఆహార శుద్ధి రంగాల్లో ప్రస్తుతం వర్తిస్తున్న జీఎస్టీ రేట్లను గణనీయంగా తగ్గించిందని అధికారులు తెలిపారు రైతులకు నేరుగా లాభం:రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కొంతవరకు తగ్గనుందని వారు వివరించారు. ఇది కేవలం రైతులకే కాదు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎం ఎస్ ఎం ఈ ఎస్) కూడా గణనీయంగా ఉపయోగపడనుంది ఇన్వర్టెడ్ డ్యూటీ నిర్మాణం సవరణ: ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ సవరణతో ఎరువులు, మానవ నిర్మిత ఫైబర్లు, సల్ఫ్యూరిక్/నైట్రేట్ ఆమ్లాలు, అమ్మోనియా లాంటి ఉత్పత్తులు తక్కువ ధరల్లో లభించనున్నాయని అధికారిణి తెలిపారు. ఇది రైతులకు అవసరమైన రసాయనాల భారం తగ్గించడమే కాక, ఎగుమతులలో పోటీ సాధించేందుకు దేశీయ పరిశ్రమలకు సహకరిస్తుందని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జడ్.పి.ఎన్.ఎఫ్., వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌లో కొత్త జీఎస్టీ విధానానికి సంబంధించిన వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా స్టాల్లు ఏర్పాటు చేశారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన

### - ఏవో శివశంకర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారులు మరియు జీఎస్టీ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం సూపర్ జిఎస్టి మరియు సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు, ఎరువుల డీలర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏవో శివశంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఏఓ శివశంకరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు మరియు పనిముట్లపై గతంలో ఉన్న 18% జీఎస్టీ నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు అదేవిధంగా ఆక్వా కల్చర్ పరికరాలు మరియు పాల క్యాన్లు, 12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జిఎస్టి తగ్గించడం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను రైతులకు చేర్చే దిశగా పూర్తి అవగాహన కార్యక్రమాల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జీఎస్టీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యాసింఖాన్ మాట్లాడుతూ జీఎస్టీ వివరాలు మరియు తగ్గించిన జీఎస్టీ ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు. అలాగే మండల పశు వైద్యాధికారి రవి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా లబ్ధి చేకూరే వివిధ రకాల పథకాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ట్రాక్టర్లు మరియు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు వాటి ధరలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఎరువుల దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 02, అక్టోబర్ 2025


# వైభవంగా శ్రీవారి రథోత్సవం

## - భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు
## - గోవిందనామస్మరణతో మారుమోగిన మాడవీధులు



ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయ దేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది. తిరుమలలో రథోత్సవం



అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో–స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ను బుధవారం నాడు నాయుడుపేటలో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. సచివాలయ సిబ్బందితో కూడా, టిడిపి కార్యకర్త పుదూరు సన్యాసయ్య చేతుల మీదుగా 23వ వార్డులోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ పెన్షన్ వల్ల కుటుంబంలో కొన్ని అవసరతలు తీరడంవల్ల కుటుంబంఎంతో ఆనందంగా ఉంటుందని ఆయన తెలిపారు. వార్డులోని ప్రతి ఒక్కరి ఇం టికి వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలను తగిన సమయంలో తీర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. పెన్షన్ దారులు ఒక నెలలో పెన్షన్ తీసుకోకపోయినా మరొక నెలలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ధర్నాను విజయవంతం చేయాలి : ఫ్యాప్టో పిలుపు




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణంలోని బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా, పోరుబాటకు డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో డివిజన్ ఇంచార్జి బి.మురళీకృష్ణ మాట్లాడుతూ, అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన రాష్ట్ర స్థాయి ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నా కరపత్రాలను నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో నాయకులు తీగల వెంకటయ్య, శ్రీనివాసులు, దేవేంద్ర పెరిమిడి, వెంకటాద్రి, సుధాకర్, భారతి, గుమ్మడి మురళి, ఉదయ్‌కుమార్, గోపాలకృష్ణ, రాజవేలు, వెంకటరెడ్డి, జైరామ్, చెంచురాజు, రమణయ్య, చంద్రశేఖర్, సురేష్, హరి, జయప్రకాశ్, గురునాథం, ఆర్.గోపాల్, గురప్ప, సురేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కలెక్టర్ కార్యాలయం పక్కనే గ్రావెల్ దందా?- పట్టించుకోని అధికారులు

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి కలెక్టర్ కార్యాలయం సమీపంలోని కొత్ర మంగళం చెరువులో నేవల్ హైవే పేరిట భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం రోజుకు దాదాపు 10 లారీలు మట్టిని తరలిస్తుండగా, ఇప్పటివరకు సుమారు 300 ట్రిప్పుల మట్టిని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. చెరువులో 20–30 అడుగుల లోతుల్లో గుంతలు తవ్వడంతో నీటి నిల్వకు, భూగర్భ జలాల పునరుద్ధరణకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఆరోపిస్తూ ఇక్కడ జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు మామూలు ముట్టడమే కాకుండా, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ఎత్తున సాగుతున్నాయి అని మాట్లాడుకుంటున్నారు. మారుమూల గ్రామాల్లో చిన్న స్థాయిలో మట్టి తవ్వినా చర్యలు తీసుకునే అధికారులు,కలెక్టర్ కార్యాలయం పక్కనే జరుగుతున్న ఈ దందాపై ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు హెచ్చరిస్తూ ఈ విధంగా కొనసాగితే భవిష్యత్తులో నీటి కొరత తీవ్రంగా ఉద్భృతం అవుతుంది. చెరువులను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు.

# గురువరాజుపల్లె సర్పంచ్ తండ్రి సత్తార్ సాహెబ్‌కు నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట :

మండలంలోని గురువరాజుపల్లె గ్రామ సర్పంచ్ దేవరపల్లి రహీం తండ్రి దేవరపల్లి సత్తార్ సాహెబ్ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సందర్భంగా మంగళవారం వారి పార్థివదేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రహీం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తిరుమల రెడ్డి, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షులు గంగారి రమేష్, శంకర్ రెడ్డి, ప్రకాశ్, శ్రీను, రేహమతుల్లా, నాగురయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచులు మునిశేఖర్, గిరి, యోగీశ్వర రెడ్డి, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

- సచివాలయం సిబ్బంది పింఛన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలి
- సూపెర్ జిఎస్టి, సూపెర్ సేవింగ్ ను ప్రజలందరూ వినియోగించుకోవాలి.
- వృద్ధులకు వైద్యపరమైన సమస్యలను తెలుసుకొని వారికి కావలసిన మందులను పంపిణీ చేయాలి: కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతి రూరల్ శ్రీనివాసపురం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,62,995 మంది ఫించన్ దారులకు సుమారు 112.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ శ్రీనివాసపురం గ్రామ పంచాయితీ నందు లక్ష్మమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద బి. నిర్మల రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. అనంతరం పెన్షన్ దారులతో మాట్లాడతూ వారి ఆరోగ్య సమస్యలు సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తే సంబంధిత మందులను సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే తెచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించినపుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే పేద బడుగు బలహీన ప్రజల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తేసుకొచ్చిన సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ ద్వారా నిత్యావసర సరుకులపై ధరలు తగ్గాయని వాటిని గమనించి ప్రజలందరూ వినియోగించుకోవాలని ప్రజలకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రాం మోహన్, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, ఎంఆర్ఓ, ఎంపిడిఓ , శ్రీనివాసపురం సర్పంచ్ పద్మావతమ్మ సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



గత ఏడాది అఖండ విజయంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా విద్యుత్ ఛార్జీలను ఈ నవంబర్ నుండి తగ్గించడం ప్రారంభిస్తున్నదని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన సచివాలయం సిబ్బందితో కలిసి సామాజిక పింఛన్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బంది తేజస్విని, రాయపు.వసుధ, కందికట్టు సురేంద్రలతో కలిసి తూర్పువీధి, నేతాజీ వీధి, కరణాల వీధి, పడమర వీధి ప్రాంతాలలో సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా తుపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ..విద్యుత్ సంస్థల సమర్థ, ప్రణాళిక బద్ధ నిర్వహణ కారణంగా విద్యుత్ ఛార్జీల తగ్గింపు సాధ్యం అవుతున్నదని తెలిపారు. గత వైకాపా పాలనలో విద్యుత్ సంస్థ అస్తవ్యస్త నిర్వహణ కారణంగా నిర్వీర్యమైందని విద్యుత్ డిమాండ్ ఉన్న సమయంలో ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేయడం ద్వారా ఆ భారాన్ని వినియోగదారుల పై మోపారని ట్రూ అప్ తదితర చార్జీల పేరుతో వైకాపా ప్రభుత్వ పాలనా కాలంలో 34 వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారుల పై మోపారని చెప్పారు. విద్యుత్ డిమాండ్ ఉన్న సమయంలో పక్క రాష్ట్రాల నుండి విద్యుత్తు కొనుగోలుకు ప్రయత్నం చేయకుండా విద్యుత్ స్వాపింగ్ విధానం ద్వారా ఆధారపు లోడ్ అవసరమైనప్పుడు పక్క రాష్ట్రాల మీద ఆధార పడకుండా సమర్థమైన విధానాలను అనుసరించడం ద్వారా సౌర భావన విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించబోతున్నారని తద్వారా రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు వెయ్యి కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల భారం తగ్గనుందని నవంబర్ నుండి ప్రతి యూనిట్కు13 పైసలు తగ్గించమన్నారని వివరించారు. ఇప్పటికే ఎస్సీ ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ ద్వారా ఉచిత విద్యుత్ సరఫరా అందించడం జరుగుతున్నదని, ఈ క్రమంలోనే వెనకబడిన తరగతులకు చెందిన విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ ఏర్పాటు కొరకు 98 వేల రూపాయలు సబ్సిడీ అందిస్తున్నారని పీఎం కుసుమ్ పథకం కింద రైతులకు ఉచిత విద్యుత్తు అందించడం జరుగుతుందని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 1500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని తద్వారా భవిష్యత్తులో మరింతగా విద్యుత్ ఛార్జీలను తగ్గించే అవకాశాలు మెరుగయ్యేలా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వ ప్రభుత్వం ద్వారా విద్యుత్ సంస్థల అస్తవ్యస్త నిర్వహణ కారణంగా విద్యుత్ వినియోగదారుల పై మోపబడిన భారాన్ని తగ్గించడంతో పాటు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తును అందించేందుకు కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దేశ ప్రజలు రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి మరింత సమర్థంగా పని చేయగలిగేలా సహకరించాలని రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు...

# ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### -మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు. దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ పరిధిలోని శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ దసరా పర్వదినం ప్రతి ఇంటికి ఆనందాన్ని, సమృద్ధిని తీసుకురావాలి. దుర్గాదేవి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపైనిండుగా ఉండాలని ఆకాంక్షించారు.



# రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట తప్పం...

## -ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.!.

**చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టుగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి బీ.సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం..**

**-కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే..**





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: అక్టోబర్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా నియోజకవర్గ పరిధి లోని చిన్నగొట్టుగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి బీ.సీ కాలనీలో అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలతో కలిసిబుధవారం ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీని కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. అందులో భాగంగా బుధవారం కుమ్మరపల్లి బీ.సీ కాలనీలో పింఛను లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి పింఛను పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టారు. చిన్నగొట్టుగల్లు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడానికి అధికారులు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. పెన్షన్ దారులు ఇంటివద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకష్టాలను సమస్యలు తెలిసినవారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శేఖర్ప్రభుత్వం ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద,రైతులు, మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని ముందు చూపుతో నిత్యవసర సరుకులు, ఎరువులు, పనిముట్లు,ఇతర వస్తువులపై జీఎస్ టీ రేట్లు తగ్గించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు త్వరలోనే సూపర్ జీఎస్టీ.... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి బీ.సీ కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగితేలుకున్న ఎమ్మెల్యే గ్రామంలో శ్మశానవాటికకు స్థలం కేటాయింపు, వాటర్ ప్లాంట్, హాస్పిటల్ ,గుడి అభివృద్ధికి సహకరిస్తా, ఇతర సమస్యలను త్వరలోనేపరిస్కరిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేర్ ఎన్ క్యూర్ కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం..!

## -వృద్ధుల అనుభవాలు ప్రేమ భావితరాలకు మార్గదర్శకం - నిర్వాహకురాలు లెక్కల సరళ..






ప్రజా భూమి ప్రతినిధి- చంద్రగిరి:

చంద్రగిరి మండలం, అగరాలపంచాయితీలో గల కేర్ ఎన్ క్యూర్ కేంద్రంలో నిర్వాహకురాలు లెక్కల సరళ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకురాలు సరళ తమ కేంద్రంలో ఉంటున్న వృద్ధుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వారికి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి పండ్లు, మంచి భోజనం ఏర్పాటుచేసి, శాలవాలతో సన్మానించి వారి కళ్ళల్లో ఆనందం చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలు ప్రేమ భావితరాలకు మార్గదర్శమని పేర్కొన్నారు. అలాగే వృద్ధులు ఆరోగ్యంగా, ఆనందంగా, ఒత్తిడి లేకుండా ఎలా జీవించాలన్న అంశం పై పలు సూచనలు చేశారు. 11 శాతమే60 దాటుతున్నారు, 7 శాతమే 65 దాటి 70కి చేరగలుగుతున్నారు, 5 శాతమే 80 కి రీచ్ అవుతున్నారు, 3 శాతమే 80 దాటగలుగుతున్నారు. అధిక మరణాల సంఖ్య 70-80 మధ్యే ఎక్కువగా కనిపిస్తున్నట్లు తెలిపారు. కానీ, ఈ సింపుల్ సూత్రాలను పాటించడం ద్వారా 40 సంవత్సరాలు తర్వాత కూడా ఆరోగ్యంగా, ఆనందంగా, టెన్షన్ ఫ్రీగా జీవించవచ్చని తెలిపారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యం పరిరక్షణ, సరైన ఆహారం, వ్యాయామం, ధ్యానం, సానుకూల దృక్పథం, ఫ్యామిలీ,హాబీలపై ఫోకస్ చేయడం వయసును మించిన సుఖాన్ని ఇస్తుంది. ఈ 50 సూత్రాలు ఒక చిన్న గైడ్, వీటిని రోజువారీ జీవితంలో అమలు చేస్తూ శాంతి, ఆనందం, దీర్ఘాయుష్యం పొందాలని సూచించారు. ఎవరిని విమర్శించకండి, ద్వేషించకండి, నిత్యం ధ్యానం ప్రాణాయామం చేయటం అలవాటు చేసుకోవాలని, అలాగే వయస్సు మీరిన వృద్ధులు ఎలా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు తెలుపుతూ కొన్ని ముఖ్యమైన సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

# శ్రీ ఛిన్నమస్తా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



ప్రజా భూమి ప్రతినిధి= రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు పదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగాజరుగుతున్నాయిశ్రీ ఛిన్నమస్తా దేవికి విశేష పంచామృత అభిషేకం, హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ ఛిన్నమస్తా దేవి రూప అలంకరణలో, విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ ఛిన్నమస్తా దేవి రూప అలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు


## శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకరణలో శ్రీ దుర్గాదేవి దర్శనం



ప్రజా భూమి ప్రతినిధి= రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సురభి గోసంరక్షణ క్షేత్రంలో దసరా నవరాత్రుల 10వ రోజు బుధవారం శ్రీ దుర్గా అమ్మవారుశ్రీమహిషాసురమర్ధిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుష్టశక్తులపై ధర్మాన్ని స్థాపించడానికి మహిషాసురుని సంహరించిన పరమశక్తి అమ్మవారు ఈ అవతారంలో శౌర్యం, ధైర్యం, విజయం ప్రసాదించే తల్లిగా దర్శనమిచ్చారు. "యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా,నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః" అమ్మవారికి ధూని పూజ - దుష్టశక్తుల నిర్మూలన ప్రతీక, గోపూజ గోమాతకు వినయపూర్వక అర్చన మహామంగళ హారతి మహిషాసురమర్ధినికి మహాభక్తితో సమర్పణ భజనలు , ధైర్యం, శక్తి నింపిన గానాలు చేశారు.వందలాది మందికి అన్నప్రసాదంపంపిణీచేశారు.అమ్మవారి ఈ అవతారాన్ని దర్శించిన భక్తులు ధైర్యం విజయం - శత్రు నాశనం ప్రసాదాలని ప్రార్థించారు. ఉత్సవాలు శక్తి, భక్తి, ఆనందంతో వైభవంగా కొనసాగుతున్నాయి.

# తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా మౌనిక..!



ప్రజా భూమి ప్రతినిధి= తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా మౌనిక బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. దుర్గ సముద్రం గ్రామంకు చెందిన టీడీపీ సీనియర్ నేత,ఊరిబిండి మునిశేఖర్ రాయలు సతీమణి సి.మౌనికను తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా ప్రభుత్వం నియమించింది. ఆ మేరకు ఏపీ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ నుంచి ఉత్తర్వులు రావడంతో ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. తిరుచానూరు మార్కెట్ యార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ తో పాటు కొత్తగా నియమితులైన మార్కెట్ యార్డు డైరెక్టర్లు వైస్ చైర్మన్ గా సుబ్రహ్మణ్యం రెడ్డి, డైరెక్టర్ లుగా ఎస్ పుష్ప,టి బేబీ సరోజ,ఎ లతమ్మ,ఎల్ ప్రసన్న,బి సిద్ధారెడ్డి,జె శ్రీవారి,ఇ జమున,ఎ ఆశా, ఎస్ ముంతాజ్ బేగం,వి విజయకుమార్,డి రాధీష్,సి శాంభశివయ్య,పి విజయకుమార్, బాధ్యతలు స్వీకరించారు. పదవులు చేపట్టిన వారందరినీ పలువురు టీడీపీ నేతలు తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, రామచంద్రాపురం మండల పార్టీ మేకల తిరుమలరెడ్డి, ఆర్ సి పురం సింగల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, నాయకులు ఎ మధుసూదన నాయుడు, వైకుంఠం శ్రీధర్ నాయుడు, కిశోర్ రెడ్డి,రవి రాయలు,కార్యకర్తలు, బంధువులు అభినందించారు.

## తిరుచానూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా పి. విజయ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి= రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం పివిపురం పంచాయతీ గంగమాంబ పురం గ్రామానికి చెందిన పసుపులేటి విజయ్ కుమార్ తిరుచానూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు చేకూరీ జనార్దన్ చౌదరి, నాయకులు దుస్సాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తామన్నారు. దళారీల వద్ద రైతుల మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు తనకు డైరెక్టర్గా బాధ్యతలు అప్పగించిన చంద్రగిరిఎమ్మెల్యే పులివర్తి నానికి, మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాళహస్తి పట్టణంలో ఇంటింటికి పింఛన్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల ప్రకారం బుధవారం ఉదయం 6 గంటల నుంచి 19వ వార్డులో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తెదేపా పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నెల మొదటి తారీకునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశంలో ఎక్కడా లేని విధంగా 4000, 6000, 10000, 15000 రూపాయల పింఛను అందిస్తున్నది. ఎన్నికల ముందు హామీలు అమలు చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ గా నిలుస్తోంది అన్నారు రాష్ట్రంలో ఆడవారికి సముచిత స్థానం కల్పిస్తూ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తోంది. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి సహాయం అందిస్తోంది. రైతులకు సంవత్సరానికి రూ.20 వేల చొప్పున ఇస్తోంది. డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చింది. పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తోంది. ఈ సంక్షేమ పథకాలన్నింటినీ గమనించి ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలి అని అన్నారు.

# స్వచ్ఛతా హి సేవ ఉచిత వైద్య శిబిరం




ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ పురపాలక సంఘంలో పనిచేసే పబ్లిక్ హెల్త్ వర్కర్లు, నీటి సరఫరా వర్కర్లు, సిబ్బంది, సానిటరీ వర్కర్లకు ఎంజీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు జి.విజయ్ కుమార్, శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్, ఎంజీఎం హాస్పిటల్ అధినేత డాక్టర్ మయూర్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ కాంగ్రెస్ పార్టీలోకి యువత చేరికలు



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో కేకేసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ ఫకురుద్దీన్ అధ్యక్షతన యువతకు షేక్ కరీముల్లా కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం యువత ఆయనకు దుస్సాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఫార్మర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రూరల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అర్జునా గురుమూర్తి పాల్గొన్నారు, అనంతరం కరీముల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కి యువత చేరడం చాలా సంతోషకర విషయం అన్నారు .యువ నాయకుల వల్ల పార్టీ బలంగా మారుతుందనీ రాబోయే రోజుల్లో అధిక స్థాయిలో యువత చేరికలు ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా అర్జున గురుమూర్తి మాట్లాడుతూ యువత పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. తదనంతరం ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి యువ నాయకుల చేరుకలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమములో అబ్దుల్ కరీం, దయాకర్, రియాజ్, కిరణ్, వెంకీ, రబ్బానీ, అశోక్, శివ, దినే, ముని కన్నయ్య, ఇర్ఫాన్ ,రహమతుల్లా, ఎస్ శివ , బబ్లు షేక్ ,కుమార్ , బాలా, తాజ్, ముని, బషీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సంస్థ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాభూమిప్రతినిధి - గూడూరుటౌన్



తిరుపతి జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ స్థాపించిన నాటి నుండి ఎన్నో సేవా కార్యక్రమాలను, ప్రోత్సహక కార్యక్రమాలను నిర్వహిస్తూ రక్తదానం ప్రాణదానంతో సమానమని భావించి ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా మెడి పల్స్ బ్లడ్ సెంటర్, గూడూరు నందు బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం కన్నా మిన్న అని, అది ఆపదలో ఉన్న వారికి ఆయుష్షును ఇస్తుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, రమేష్ బేకరీ అధినేత రమేష్, కోట వెంకటేశ్వర్లు, అక్షయ్, రక్తదానం చేసిన అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.అనంతరం ఉపాధ్యక్షులు బండి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ఆనందదాయకమని , ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ప్రగతి సేవా సంస్థ రక్తదాన శిబిరం నిర్వహిస్తుందని,మెడిపల్స్ బ్లడ్ సెంటర్ వైస్ చైర్మన్ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం తమ సెంటర్ నందు నిర్వహించడం ఆనందదాయకమని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మామడూరు రాదయ్య , పి.డి. కరిముల్లా ,వాచ్ షాప్ రాము మెడి పల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 02, అక్టోబర్ 2025


# వైయస్సార్సీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

## - వైసీపీ కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కోట

కూటమి ప్రభుత్వం కుట్రలతో అన్యాయానికి గురవుతోన్న వైయస్ఆర్‌సీపీ శ్రేణులకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండలం కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి అన్నారు. కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి కళాభవన్ లో బుధవారం సాయంత్రం వైసీపీ డిజిటల్ బుక్ ను మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలగాటి సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..కూటమి పాలనలో పార్టీలోని ఎవరైతే అన్యాయంగా నష్టపోతున్నారో తప్పుడు కేసులకు బలవుతున్నారో అలాంటి నాయకులకు, కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్‌ను పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల ప్రారంభించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన జరుగుతున్న అన్యాయాన్ని, అరాచకాలను డిజిటల్ కోడ్ ద్వారా లాగిన్ అయ్యి డిజిటల్ బుక్‌లో తమ ఫిర్యాదులను అప్‌లోడ్ చేయాలన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి అన్యాయం గూర్చి వివరాలు, అన్యాయానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలు ఇంకా ఏదైనా ప్రూఫ్ ఉంటే నమోదు చేయాలన్నారు. తద్వారా భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత న్యాయ బద్ధంగా చర్యలు తీసుకోవడానికి వైసీపీ శ్రేణుల కోసం ఏర్పాటు చేసిందే ఈ డిజిటల్ బుక్ అన్నారు. డిజిటల్ బుక్ ను వైసీపీ శ్రేణులు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాధాకృష్ణారెడ్డి, వేమారెడ్డి షనీల్ రెడ్డి, చంద్రా రెడ్డి, సుధా రెడ్డి, కోట మండల జాయింట్ సెక్రెటరీ పాముల సురేంద్ర, గూడలి ఉపసర్పంచ్ పల్లెమల్లు విజయ సారధి రెడ్డి, ముచ్చకాల వెంకటకృష్ణయ్య, నాగరాజు, ముని కుమార్, మస్తాన్ భాష, పరంధామయ్య, ఆములూరు నాగార్జున, శ్రీహరి, శంకరయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌గా కోడిపర్తి శ్రీధర్ నియామకం

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు శ్రీధర్ కృతజ్ఞతలు


ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ గా గూడూరుకు చెందిన యువ బీసీ నాయకుడు కోడిపర్తి శ్రీధర్ కు అవకాశం దక్కింది. ఈ మేరకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీధర్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీకి అంకిత భావంతో సేవలంది స్తున్నారు. ప్రస్తుతం గూడూరు చెరువు మత్స్యకార సొసైటీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. బెస్త సామాజిక వర్గం అభివృద్ధికి చురుకైన పాత్ర పోషిస్తూ కృషి చేస్తున్నారు. శ్రీధర్ సేవలను గుర్తించి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆయనకు రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా కోడిపర్తి శ్రీధర్ మాట్లాడుతూ..తన సేవలకు తగిన ప్రాధాన్యత కల్పించి రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం లభించేలా కృషి చేసిన ఎమ్మెల్యే పాశం పాశం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తన పై నమ్మకంతో పదవి బాధ్యతలు కల్పించిన ఎమ్మెల్యే పార్టీ పట్టణ నాయకులు బెస్త కుల పెద్దల సహకారంతో బెస్త సామాజిక వర్గం అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు...

## రేపే శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి= అప్పలాయగుంట

తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధఆలయమైనఅప్పలాయిగుంటలో వెలసిన అభయ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 3 వ తేదీన శుక్రవారం రోజున స్వామి వారి శ్రావణ నక్షత్రం రోజున ఆనవాయితీగా కళ్యాణోత్సవం జరుగును. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి స్వామి వారి కళ్యాణోత్సవం లో పాల్గొనే భక్తులు 300 చెల్లించి , సాంప్రదాయ దుస్తులతో పాల్గొనవచ్చని ఆలయ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవం శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు

## భూమి హక్కుదారులకు న్యాయం జరిగేలా రీసర్వే

### - కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



వ్యవసాయ భూముల రీ సర్వే ద్వారా వ్యవసాయ భూముల హక్కుదారుల న్యాయం జరిగేలా రీసర్వే నిర్వహించడం జరుగుతుంది అని సత్యవేడు తాసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం సత్యవేడు మండలంలోని చిన్నటిపాకం సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ గోవిందస్వామి ఆధ్వర్యంలో తాసిల్దార్ రాజశేఖర్ అధ్యక్షతన వ్యవసాయ భూముల రీసర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల రీ సర్వే ద్వారా వ్యవసాయ భూములు సరిహద్దులు నిర్ధారించి ఆన్లైన్ చేయబడతాదన్నారు. ఈ సర్వే ద్వారా భూమి హక్కుదారులు వారి భూమిని ఖచ్చిత సరిహద్దులతో పొందవచ్చునన్నారు. రీ సర్వే కు రైతులు సహకరించాలి అని కోరుతున్నామన్నారు. కోర్టు వివాదాలు ఉన్న భూములను సర్వే చేసి వాటికి పాస్ పుస్తకాలు మంజూరు చేయకుండా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిటి త్యాగరాజు, మండల సర్వే, విలేజ్ సర్వేర్ మురళి , ఎమ్మెస్ ఓ మోహన్ కుమార్, వీఆర్వో రమేష్, వీఆర్‌ఏ ఏసు, పలువు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ భూముల పరిశీలన

ప్రజాభూమిప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ రిపేర్ సెంటర్ కు సంబంధించి భూములు వెరిఫై చేయడానికి బుధవారం నాడు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా,సెంట్రల్ ఇండస్ట్రియల్ బృందం విచ్చేసి పరిశీలన చేశారు.వారి వెంట వాకాడు మండల ఎమ్మార్వో సయ్యద్ ఇగ్బాల్, డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ రఫీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు,సర్వేయర్లు వెంట ఉండి భూముల పరిశీలనలో సహాయపడ్డారు.

## పొద్దు పొద్దున్నే పెన్షన్ పంపిణి

ప్రజాభూమిప్రతినిది -తిరుపతి





ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఆగస్టు 1 వ తేదీన ఉదయం పొద్దు పొడిచిన దగ్గర నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటకు మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య ఐఏఎస్, అధ్యక్షతన టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, 15,19, 30,31, వార్డు లలో ఆయా అధ్యక్షులు కార్యదర్సులు, సభ్యులులతో కలసి వయోవృద్ధులకు, వికలాంగుల కు, వితంతువులకు, అందులకు,అనాధలకు, ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంను అందచేశారు. ఈ కార్యక్రమం లో తిరుపతి తెలుగు దేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కొండా రామారావు, వార్డు నాయకులు భారతమ్మ,, బాల, మధు, అలాగే కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా - ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమిప్రతినిధి - యర్రావారిపాలెం (చిన్నగొట్టిగల్లు)



చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగళ్ళు మండలం జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పులివర్తి నాని చేపట్టారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి మహిళ లు కర్పూర హారతులతో ఘన స్వాగతంపలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే నాని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సర పాలనలో చిన్నగొట్టిగళ్ళు మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 48.80లక్షల రూపాయలతో 5 అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 317 మందికి,తల్లికి వందనం 174 మందికి, దీపం పథకం 25 మందికి, గోకులం షెడ్లు 25 మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 979 లబ్ధిదారులకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు . గ్రామ సచివాలయం పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు కొరకు 39 అర్జీలు స్వీకరించినట్టు తెలిపిన ఎమ్మెల్యే తెలిపారు . పెంపు , యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు పథకాలను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన ఘోర తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చిన్నగొట్టుగళ్ళు మండలం చిన్నగొట్టిగళ్ళు మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో స్మశానవాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలు పరిష్కారం అయ్యే అవకాశం ఉన్న వన్నిపూర్తి చేశామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానాని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను అభివృద్ధి నోచుకోలేదన్నారు. నాయకులు, అధికారుల సమన్వయంతో జంగావాండ్లపల్లి సచివాలయాల పరిధిలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు . సంక్షేమ పథకాలు అందని వారు వారి సమస్యను అధికారుల వద్దకు తీసుకు వెళ్లితే సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కారం చూపుతారని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో స్మశానవాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తా అని తెలిపిన ఎమ్మెల్యే,అనంతరం జంగావాండ్లపల్లి సచివాలయాల పరిధిలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని సమస్యను విన్నరు, జంగావాండ్లపల్లి సచివాలయాలో స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్ , ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్, పలు సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, మండలప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సేవలు

### -బాలింతలకు బ్రెడ్, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రతి నెల ఒకటో తేదీ క్రమం తప్పకుండా చేపడుతున్నా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బుధవారం కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సొంత నిధులతో బాలింతలకు బ్రెడ్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ ను హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం. శ్రీనివాసులు మాట్లాడుతూ..దాతల సహాయ సహకారంతో మరియు మా ట్రస్ట్ సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. బాలింతలను ఆదుకోవుట, సేవ చేయటంలోనే నిజమైన సంతృప్తి ఉందని తెలిపారు. తదుపరి బాలింతలు కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ.. కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు వారు చేస్తున్న ఇటువంటి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సమాజ సేవ చేతిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అత్తి మంజూరి గోపాల్ జాయింట్ సెక్రెటరీ పేయ్యల. రమణయ్య, కన్వీనర్ పర్వతాల.రమేష్ సభ్యులు కసుకుర్తి.కోటేశ్వరరావు హాస్పటల్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు...

## పెద్దపాలేడులో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్ల పంపిణీ

### - ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పెద్దపాలేడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులమీదుగా వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మోతి పర్యవేక్షణ వహించారు. పెన్షన్ అందుకున్న అవ్వ తాతలు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వం పై కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ పొందిన వారు కళ్లలో వెలుగులు నింపుతూ అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామస్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మొదటగా కేటి రోడ్డు నుండి పెద్దపాలేడు, వరకు ప్రధాన రహదారి నిర్మాణం చేయాలని కోరారు. గ్రామ స్మశానానికి సరైన దారి లేదని, వెంటనే ఏర్పాట్లు చేయాలని వివరించారు. డ్రైనేజ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అలాగే విద్యుత్ సమస్యలపై కూడా ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామ సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్ఆర్జీఎస్ నిధులతో ప్రధాన రహదారి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. స్మశాన దారి సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కి ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చారు. డ్రైనేజ్ మరియు విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుల దాకా చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత అధికారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్యుల సమస్యలను పరిష్కరించండి

- వైద్యుల సమస్యల పరిష్కరించాలని డాక్టర్ల ధర్నా
- ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు న్యాయమైన సమస్యలను పరిష్కరించండి
- జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిలు డాక్టర్ చంద్ర మహేష్, డాక్టర్ శిరీష

ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు:

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న డాక్టర్ల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ హెల్త్ సెంటర్ డాక్టర్ అసోసియేషన్ జిల్లా నాయకులు డిమాండ్ చేయడం జరిగినది. బుధవారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ సెంటర్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్ర మహేష్, మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శిరీష లు మాట్లాడుతూ ప్రభుత్వం 30% ఉన్న పీజీ సర్వీస్ కోటాను 15 శాతానికి తగ్గించడం దారుణమన్నారు. 25 సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గానే ఉంటున్నామని తెలిపారు. అయితే తమకు ఎలాంటి పదోన్నతులు కల్పించకపోవడంతో అదే కేడర్ లో పదవి విరమణ పొందుతున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో వలే పీజీ సర్వీసులో 30% అవకాశం కల్పించాలని, వైద్య విధాన పరిషత్ లో లాగా తమకు పదోన్నతి సౌకర్యం కల్పించాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తప్పదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. తమ సమస్యల పరిష్కరించుకుంటే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల మూడవ తేదీ తర్వాత కార్యాచరణ ప్రకారం విజయవాడలో ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ముని కుమార్, సుభాష్, హరినాథ్ రెడ్డి, అధిక సంఖ్యలో డాక్టర్లు పాల్గొన్నారు.



# కుక్కంభాకం దళితులకు సాగుభూమి పట్టాలివ్వాలి

## - సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆదిమూలంకు విజ్ఞప్తి

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం కుక్కంభాకం రెవెన్యూ లోని సర్వే నంబర్ 81 లో ఉన్న 82 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక దళితులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపాలెడుకు పింఛన్ల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే ఆదిమూలం ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు నలుగూరి రమణయ్య, బాల గురవయ్య లు మాట్లాడుతూ కుక్కంబాకం రెవెన్యూ లోని 82 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక దళితులకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పట్టాలి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ భూములపై స్థానికేతరులు కొందరు అక్రమంగా పొందాలని చూస్తున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారం అడ్డం పెట్టుకొని అక్రమంగా పొందాలని చూశారు



అయినా సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాల ఫలితంగా ఆ భూమిని స్థానిక దళితులు ఆక్రమించి స్వాధీనంలో ఉంచుకున్నారని తెలిపారు .ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూస్వాములు ధనవంతులు ఎలాగైనా ఈ భూమిని తమ సొంతం చేసుకోవాలని మళ్లీ తెలుగుదేశం నాయకులతో పైరవీలు చేస్తూ దళితులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ప్రభుత్వ భూములుగా ఉన్న 82 ఎకరాల భూమిని పేదలకు దళితులకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కుక్కంబాకం గ్రామ దళితులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, కృష్ణమ్మ , మల్లమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యంలో కె.వి చౌదరి కి ఘన సన్మానం

ప్రజాభూమిప్రతినిధి -తిరుపతి
ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.వి చౌదరిని బుధవారం తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చారు. తిరుపతికి చెందిన కె.వి చౌదరి రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం పట్ల తమకెంతో సంతోషకరంగా ఉందని తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు కార్యదర్శి వాసుదేవన్ తెలిపారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికికె.వి చౌదరి ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం పట్ల చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వారధి లాగా ఆయన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ నందు.ఉన్న సమయంలో కె.వి చౌదరి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం కాకుండా ప్రభుత్వానికి అటు వ్యాపారస్తులకు వారధిగా పని చేశారు. వ్యాపారుల సమస్యల పరిష్కరించడంలో కేవీ చౌదరి కీలక పాత్ర పోషించారు అన్నారు. తిరుపతిలో వ్యాపారులకు మంచి పేరు ప్రఖ్యాతులు రావడానికి కారణం కేవీ చౌదరి ఎంతో కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా జిఎస్టి ప్రవేశపెట్టినప్పుడు వ్యాపారులకు ఉన్న ఎన్నో అనుమానాలను అధికారులతో చర్చించి పరిష్కరించిన ఘనత కె.వి. చౌదరి దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రెండు స్లాబ్లు చేయడానికి కారణం రాష్ట్రచాంబర్ ఆఫ్ కామర్స్ కృషి కూడా ఉందని గుర్తు చేశారు. ధరలు తగ్గడానికి కొంతవరకు చాంబర్ ఆఫ్ కామర్స్



ఇటు కేంద్రానికి అటు రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విన్నపాలు చేయడంతోనే జిఎస్టి కొన్ని వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు..కె.వి చౌదరి మరి ఉన్నత పదవులు అలంకరించాలని స్వామివారిని వేడుకున్నట్టు వెల్లడించారు.ఈ సన్మాన కార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు మలిశెట్టి రవి, చక్రపాణి, శ్రీధర్, మధుసూదన్, రఘురామిరెడ్డి పాల్గొన్నారు

# నాయుడుపేటలో మున్సిపాలిటీ రోడ్లను పట్టించుకోండి

- అధికారులను, ప్రజాప్రతినిధులను పట్టణ ప్రజలకు వేడుకోలు
- మున్సిపాలిటీ ఆదాయం ఏటి పండుగ ఆర్భాటాలకు ఖర్చు
- ఆ అనవసర ఖర్చులు ఆదా చేసి పట్టణ రోడ్లు బాగు చేయ్యండి అని అంటున్నా పట్టణవాసులు

ప్రజాభూమిప్రతినిధి(ప్రసన్న) – నాయుడుపేటరూరల్
నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, మురికి నీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయి అని పట్టణవాసులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్లకి మోక్షం మాత్రం రాలేదు అంటూ అధికారులపై ప్రజాప్రతినిధులపై తమ అక్కసు పట్టణవాసులు వెళ్లగక్కుతున్నారు. మున్సిపాలిటీ ప్రతి సంవత్సరం ఆదాయాన్ని మొత్తాన్ని ఏటి పండగ కోసం అధికార పార్టీ నాయకులు స్టేజీలు వేసి లక్షలకు లక్షలు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు అని అలాంటి అనవసర ఖర్చులు ఆదా చేసి పట్టణ పరిధిలోని సిమెంట్ రోడ్లు సైడ్ కాలవలు బాగు చేయొచ్చని పట్టణవాసులు వేడుకుంటున్నారు. ప్రజల సొమ్ము ప్రజా ప్రయోజనాలకా రాజకీయ నాయకుల ఆర్భాటానికికా అని నాయుడుపేట పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పొగట్టం, అమరా గార్డెన్, గరిడి వీధి పరిధిలో రోడ్లు దుస్థితి మరి అద్వానంగా ఉన్నాయి. గరిడి వీధి , పొగట్టం ప్రాంతాలలో అయితే మురికి నీరు రోడ్లపై పారుతుండడంతో పట్టణవాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతూ పలు అంటువ్యాధులకు విష జ్వరాలకు బలి అవుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న పట్టణ రూపురేఖలు







మారకపోవడంతో ప్రజలలో తీవ్రంగా వ్యతిరేకత ఏర్పడుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి నాయుడుపేట పట్టణ పరిధిలో సిమెంట్ రోడ్లను మురిక కాలువలను బాగు చేయాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

# పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టండి

## - కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం
నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని బైరాగిపట్టెడ, భగత్ సింగ్ కాలని, హథీరాంజి కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెత్త సేకరణ వాహనం నిత్యం వస్తోందా, మీరు చెత్త ఎలా ఇస్తున్నారు, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేస్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ఒక సమయం ప్రకారం చెత్త వాహనం ఇంటింటి చెత్త సేకరణకు వెళ్ళేలా చూడాలని తెలిపారు. తడి, పొడి, ప్రమాదకర చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ. మహేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మధు, ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి– నాయుడుపేటరూరల్
తిరుపతి నగరంలోని శ్రీ కన్వెన్షన్ లో బుధవారం జరిగిన బిజెపి నేత దువ్వూరు మధుసూదన్ రెడ్డి కుమార్తె నేహా రెడ్డి,గిరీష్ కుమార్ రెడ్డి ల వివాహ రిసెప్షన్‌లో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయన వెంట ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,కె. గోపాల్ రెడ్డి,పి.సుబ్రహ్మణ్యం రెడ్డి పోట్లపూడి రాజేష్ ల తోపాటు పలువురు నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# తిరుచానూరులో సంచలనం నేరగాళ్ల గ్యాంగ్ అరెస్టు

## - పోలీసుల చాకచక్యంతో ఏడు మంది ముద్దాయిలు రిమాండ్‌కు

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు
తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చిన భారి దొంగతనం కేసులో పోలీసులు ఎట్టకేలకు ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఏకంగా 7 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మీడియా సమావేశంలో పోలీసులు తెలిపిన సమాచారం మేరకు మిగ్ నెంబర్ 87, మంగళం, తుడా క్వార్టర్స్ నందు సెప్టెంబర్ 10 వ తేదీలో జరిగిన దొంగతనం కేసులో శివకుమార్ (33) – విశాఖ జిల్లా గాజువాక, ఎర్రగడ్డ కాలనీ (పైగా 150 కేసులు ఉన్నాయి). సూరేపల్లి వెంకటేష్ ఏ వెంకి (21)– అన్నమయ్య జిల్లా, ప్రస్తుతం తిరుపతి (పైగా 10 కేసులు ఉన్నాయి). గొడుగు అజీజ్ (22) –కడప టౌన్ (గంజాయి కేసు ఉంది). తోట వరలక్ష్మి (27) –విశాఖ జిల్లా గాజువాక (ఒక కేసు ఉంది). చిన్నమేకల దేవి (26) – అన్నమయ్య జిల్లా, తిరుపతి నివాసి. మర్లోతు గాయత్రి దేవి (26) – అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం. కోవ్వాసి రాధాక్రిష్ణ (41) – బద్రాద్రి కొత్తగూడెం జిల్లా సదరు ఏడు మంది ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు బుధువారం ఎ1, ఎ3, ఎ4, ఎ5, ఎ6, ఎ7 నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించాము అని తెలిపారు. అయితే ఎ2 సూరేపల్లి వెంకటేష్ ఏ వెంకి పై విచారణ కొనసాగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రతిభకు ఈ కేసులో కఠినంగా కృషి చేసిన తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు అరుణ, జగన్నాథ రెడ్డి, సాయినాథ్ చౌదరి, క్రైం పార్టీ సిబ్బంది ప్రభాకర్, వివిఎల్ఎన్ ప్రసాద్, ఎమ్ ప్రసాద్, ఆర్ సఫీ లను జిల్లా ఎస్పి సుబ్బరాయుడు అభినందిస్తూ నగదు రివార్డులు ప్రకటించారు.



## వైభవంగా ముగిసిన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

నాగలాపురం ప్రజాభూమి ప్రతినిధి: నాగలాపురం
నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో పది రోజుల పాటు జరిగిన శరన్నవరాత్రి మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు మరగదాంబిక అమ్మ వారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో లత ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కార్తికేసన్ అమ్మవారికి విశేష అభిషేకాలు అలంకరణలు చేశారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మహా హారతులిచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అనుగ్రహం పొందారు.



# సకాలంలో పెన్షన్లు పంపిణీ జరగాలి

## ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయం పరిధిలో ఉన్నటువంటి నెల్లిపూడి గ్రామంలోని గిరిజన వాడలో ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది, సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలు లేకుండా సకాలంలో పెన్షన్లను పంపిణీ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఎంపీడీవో నెల్లిపూడి సచివాలయంను తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు, సిబ్బందితో మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదతో నడుచుకొని వారి యొక్క పనులను అంకితభావంతో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించేటువంటి పనులను వెంటనే పూర్తిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నెల్లిపూడి సచివాలయం పరిధిలోని జరుగుతున్న స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అభివృద్ధిలో నడుస్తుందని కావున ప్రతి ఒక్క స్త్రీ దీన్ని దృష్టిలో ఉంచి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా మరిముఖ్యంగా ఎస్టీ మహిళలు రక్తహీనత సమస్యతో బాధపడుతున్నారని పుట్టబోయే బిడ్డలు ఎటువంటి రక్తహీనత లేకుండా ఉండాలంటే సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులో ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకొని తమ కుటుంబాన్ని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాటు వైద్యాధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్



ప్రజాభూమిప్రతినిధి – వాకాడు
వాకాడు మండల సచివాలయం పరిధిలో బుధవారం నాడు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో వాకాడు మండల అధ్యక్షులు దువ్వూరు మధుసూదన రెడ్డి, టిడిపి నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవ్ రామ్ పాల్గొని వ్యవసాయంపై జిఎస్టి తగ్గుదల పై మాట్లాడారు. ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుదల అనేది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ దీప,జీఎస్టీ ఆఫీసర్ సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ గురించి వివరించారు.

# ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ లతో పేదలకు ఆర్థిక భరోసా

## - టిడిపి నేత కాపులూరు చక్రపాణి

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్
పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేస్తుందని టిడిపి నేత కాపులూరు చక్రపాణి అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కాపులూరు గ్రామంలో వీఆర్వో, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం వృద్ధుల కోసం వితంతువుల కోసం, వికలాంగుల కోసం చెప్పిన మాట ప్రకారం ఒకేసారి భారీ మొత్తంలో పెన్షన్ పెంచి ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసాని కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సచివాలయం అధికారులతో పాటు కాపులూరు గ్రామం పెన్షన్లు అందుకుని వికలాంగులు వృద్ధులు వితంతువులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు

## - శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతినగరం
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వనున్నట్లు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 36, 42 డివిజన్ల లో, సప్తగిరి నగర్, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాలలో గంగమ్మ గుడి చైర్మన్ మైనర్ మహేష్ యాదవ్ తెలుగు దేశం పార్టీ నాయకులు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతినెల ఒకటో తేదీని పెన్షన్లు పంపిణీ చేస్తూ వారి కళ్ళల్లో ఆనందంచూడడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని, ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిరస్థాయిగా నిలచిపోయారని చెప్పారు. రాబోయే రోజులలో తమ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీ శాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. టిడిపి డివిజన్ అధ్యక్షులు ఆవుల శంకర్ యాదవ్, రవిశంకర్ యాదవ్, కాకర్ల రూపేష్, ఆముదాల వెంకటేష్, అబ్దుల్లా, ఆవుల శ్రీనివాసులు, ముని, శేషాద్రి, గౌస్ బాషా, యాసిన్ బాషా, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

గురువారం , 2 అక్టోబర్, 2025

# రాజమండ్రి - తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసు ప్రారంభం

**వర్చువల్ ద్వారా న్యూ ఢిల్లీ ప్రారంభించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాధురపూడి లో జెండా ఊపి తొలి సర్వీస్ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్ తదితరులు**

రాజమహేంద్రవరరి/ మధురపూడి, అక్టోబర్ 1 పల్లెజ్యోతి ప్రతినిది

బుధవారం రాజమండ్రి- తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసును ఢిల్లీ నుంచి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి లు వర్చువల్ గా ప్రారంభించారు. అలయన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడు రోజులు(మంగళ,గురు,శని వారాలు) రాజమండ్రి నుండి తిరుపతి మధ్య ఈ విమాన సర్వీసులు నడవనున్నాయనీ తెలిపారు.ఉదయం 7:40 గంటలకు తిరుపతిలో బయలుదేరి 9.25 గంటలకు రాజమండ్రి చేరుకుని.. ఉదయం 9.50 గంటలకు రాజమండ్రి లో బయలు దేరి ఉదయం 11.20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.ఈ విమాన సర్వీసు ప్రారంభంతో రాజమండ్రి తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. డిల్లీ నుంచి వర్చువల్ గా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుంచి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ అర్బన్, రాజానగరం ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బల రామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.కేంద్ర పౌర విమానయాన శాఖ



మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. "నవరాత్రుల సందర్భంగా రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఇది రాజమండ్రి వాసులకు ఓ మంచి కానుక. గతంలో కూడా రాజమండ్రి విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఢిల్లీ,ముంబై కి కూడా విమాన సర్వీసులు గతంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు అవి దేశంలోనే అత్యధిక డిమాండ్ ఉన్న ఎయిర్ సర్వీసులుగా నిలిచాయన్నారు. అవి ఇప్పుడు ఫుల్ అక్యూపన్సీ నడుస్తున్నాయన్నారు. రాజమండ్రి ఎయిర్పోర్ట్ కు ఎంత సామర్థ్యం ఉందో ఇటువంటి వాటి వల్ల తెలుస్తోందన్నారు. రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..." రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు..రాజమండ్రి ప్రాంత వాసుల చిరకాల కోరిక. ఆ కోరికను కార్యరూపం దాల్చేలా చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి కి ధన్యవాదాలు తెలిపారు.రాజమండ్రి నుంచి ఎయిర్ కనెక్టివిటీ పెరుగుదలకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, దేశ వ్యాప్తంగా విమాన సర్వీసుల ద్వారా వివిధ రాష్ట్రాలకు అనుసంధానిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు " అని అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ "రాజమండ్రి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలు ఎప్పటినుంచో తిరుపతికి ఒక విమాన సర్వీసు ఉండాలని కోరుకున్నారనీ , వారి కోరిక మేరకు తిరుపతికి ఈరోజు విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రాజమండ్రి నుంచి తిరుపతికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకురాగానే రెండు మూడు నెలలు గడువు ఇవ్వండి అని అడిగి అలయన్స్ సంస్థతో మాట్లాడి ఈరోజు విమాన సర్వీసును ఏర్పాటు చేశారన్నారు. రాజమండ్రి ప్రజలు ప్రజాప్రతినిధుల తరఫున వారికి ధన్యవాదాలు తెలియ చేస్తూ ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాల కల్పన ఎంతో అవసరం అన్నారు.రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం చాలా సంతోషం ఇది ఈ ప్రాంత వాసులుగా ఎంతగానో ఉపయోగపడుతుందనీ , రాజమండ్రి నుంచి షిరిడి, గోవా, అహ్మదాబాద్, వారణాసి, కొచ్చిన్ లకు కూడా విమాన సర్వీసులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి తదితరులు కోరారు.అనంతరం రాజమండ్రి నుంచి తిరుపతికు బయలు దేరిన విమాన సర్వీసును జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ,రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ కె.యన్. శ్రీకాంత్, అలయన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండ ఎన్ టీ ఆర్ భరోసా:ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



అభాగ్యులకు ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం అండగా నిలుస్తుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 47వ డివిజన్లో బుధవారం ఉదయం ఆయన అర్హులకు 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభాగ్యులకు ఆర్థిక భద్రత ఇవ్వడమే తమ కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను ద్వారా వృద్ధులు, వికలాంగులు, ఇతర లబ్ధిదారులకు సహకారం అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా, సురక్షితత కల్పించడం తమ బాధ్యతన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.ఒక వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్లు ఇచ్చిన ఘతన తమ కూటమికే దక్కుతుందన్నారు. అంతే కానీ వైకాపా వారిలా ఒక చెప్పి మరోటి చేయలేదన్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం విషయంలో కూడా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. పేద ప్రజలు ఎవరైనా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే అందుకు అయిన ఖర్చును సిఎంఆర్ఎఫ్ ద్వారా వారికి ఇవ్వడం జరుగుతోందన్నారు. తమ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని దాదాపుగా అన్నీ అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు సేవ చేయడం తప్పితే వారి నమ్మకాన్ని వమ్ము చేయడం తమకు రాదన్నారు. ప్రజా సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం

**స్వస్థ నారి సశక్త అభియాన్లో మంత్రి తండ్రి సత్యం.**



ప్రజాభూమి, రామచంద్రపురం.

మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, అనంతరం జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, మహిళలకు వైద్య సేవలు అందించారన్నారు. మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పించారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స, గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్సలు అందించారన్నారు. ఏరియాశఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకొని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, వైద్యులు కార్తీక్, చక్రధర్, కె. లక్ష్మి, ఆసుపత్రి కమిటీ మెంబర్ జల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్, గరికపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ కలిసి బొరుసు వారి సావరంలో కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమికొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట – కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కొత్తపేట శివారు బొరుసు వారి సావరంలో కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర పర్యాటక సినీమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ లతో కలిసి ఆయన దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచనం అందజేశారు. ఒకప్పుడు చిన్నగా ఉన్న ఈ ఆలయం ఎంతగానో అభివృద్ధి చెంది విశేషంగా భక్తులను ఆకర్షిస్తుందని ఎమ్మెల్యే బండారు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో టూరిజం అభివృద్ధికి విశేష కృషి జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ నేత్రత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీములో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే ప్రసిద్ధ దేవాలయాలు కొత్తపేట నియోజకవర్గంలో కొలువుదీరి ఉన్నాయన్నారు. వాడపల్లి, మందపల్లి, ర్యాలి వంటి ప్రసిద్ధ ఆలయాలను కలుపుతూ ఒక టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేసి టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తమను అమ్మవారి దర్శనానికి ఆహ్వానించిన బొరుసు ఉదయ్ భాస్కర్ కు మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పేదలకు ఆసరా

**అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారం- పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రపురం.



నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆసరగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామచంద్రపురంలో 14, వార్డుతోపాటు పలు వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించా మన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం,గడి గోవిందు, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయం

**సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో మంత్రి సుభాష్**

ప్రజాభూమి,రామచంద్రపురం.




జీఎస్టీ సంస్కరణలు ద్వారా పేద, మధ్యతరగతి వారితోపాటు అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందని అన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జీఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించింది అన్నారు. నిత్యవసర వస్తువులు,మందులపై జీరో శాతం జీఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల, వ్యవసాయ యంత్రాలపై ఉన్న 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. ఎం ఎస్ ఎం లపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జీఎస్టి తగ్గించారన్నారు. మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుం దన్నారు. రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్లు మేర ప్రయోజనం చేకూరనుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలిసి జీఎస్టీ ప్రయోజనాలు వివరించేలా కార్యాచరణ ప్రభుత్వం రూపొందించింది అన్నారు. జీఎస్టి తగ్గింపు వల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, నియోజకవర్గం మండలాల అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చావ్వకుల నారాయణ మూర్తి, కూటమి నాయకులు గరికపాటి సూర్య నారాయణ,చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, నారాపురెడ్డి బలరాం, శంకర్,పలివెల ప్రకాష్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, డీసీ లు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటా స్వదేశీ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు

**ఆదివాపుపేటలో చేనేత వస్త్రాలు కొనుగోలు**

ప్రజాభూమి,రామచంద్రపురం.

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఆదివారపుపేట గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, సేవాపక్వాడ కో కన్వీనర్ తోలేటి సూర్య తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆదివారపుపేట చేనేత సొసైటీలో స్థానిక బిజెపి నాయకులు చేనేత ఖాదీ వస్త్రములు కనుగోలు చేశారు.అనంతరం బిజెపి నాయకులు గ్రామస్థలచే ఆత్మ నిర్భల్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి తగ్గిన జీఎస్టీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు బిజెపి నాయకులు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ నాయకులు బి.వి.బి.ఎల్ నారాయణ,కూటమి నాయకులు, మండల యువమోర్చ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మురళి ఆర్కెష్ట్రని ప్రారంభం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే విశ్వేశ్వరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

దేవీ నవరాత్రుల సందర్భంగా రాజమండ్రి దేవి చౌక్ లోని దేవి గుడి దగ్గర మురళి ఈవెంట్స్ వారిచే ఏర్పాటు చేయబడిన ఆర్కెస్ట్రాన్ని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వరరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీకే మాట్లాడుతూ మురళి ఈవెంట్స్ అధినేత మురళి ఆర్కెస్ట్రాని ఎంతో కష్టపడి రాజమండ్రి సిటీలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడని భవిష్యత్తులో అమ్మవారి దయవల్ల మరింత అభివృద్ధి చెందాలని కొనియాడినారు అనంతరం ఎడిషనల్ ఎస్ పి మురళీకృష్ణ తో కలిసి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవిచౌక్ అమ్మవారి కమిటీ ఎడిషనల్ ఎస్.పి మురళి కృష్ణ ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో మానే ఉమాదేవి మురళీ గుడి కమిటీ వారు శ్రీను లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ బాధలో కూటమి నేతలు ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ



ప్రజాభూమి,రామచంద్రపురం.

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సీనియర్ టిడిపి నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు తదితర కూటమి నాయకులు కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం జరిగింది.అదేవిధంగా కూటమి నాయకులు గ్రామస్థులతో కలిసి ఆత్మ నిర్భల్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,సచివాలయం, రెవిన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – మండలంలోని ర్యాలి గ్రామం ఎస్సీ యువత ఒక వినూత్న ఆలోచనతో జై భీమ్ హెల్పింగ్ హాండ్స్ పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసి వివిధ సేవాకార్యక్రమాలకు నడుం బిగించారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని ఆశయంతో, జై భీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ అనే పేరుతో సేవా కార్యక్రమాలు మొదలు పెట్టామని, దీని ఉద్దేశ్యం మన ఊరు, మన పేట అనే ఆలోచనతో సుమారు 50 మందికి పైగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, స్థానిక యువకులు కలసి ఒక సంఘంగా ఏర్పడి, మానవ సేవే మాధవ సేవగా భావించి, ఒక ఉన్నతమైన ఆలోచనతో తన తోటి వారికి తమ వంతుగా ఏదో ఒక రకంగా సాయం అందించాలనే దృడ నిశ్చయంతో ప్రతి నెల చిన్న మొత్తంలో వేసుకుని ఎస్సీ పేటలో ప్రతి కుటుంబానికి బాధలలో భరోసా కల్పిస్తూ, కుటుంబంలో ఎవరు చనిపోయినా వారికి వుడెన్ బాక్స్ ఏర్పాటు చేయడం, ఇలా ఎన్నో సరికొత్త ఆలోచనలతో మేము సైతం అంటూ ఎంతో మందికి సహాయం చేస్తూ ర్యాలి ఎస్సీ పేట యూత్ వారు, పెద్దలు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సంస్థకు సంఘ సభ్యులుగా ఆర్గనైజర్. ఉంగ్రు నాగరాజు, జాయింట్ సెక్రటరీ. దిడ్ల రాంపండు, ప్రెసిడెంట్. గూడపాటి రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్. జి వి సత్యనారాయణ, మెంబెర్స్ గా సత్యాల బేబీ, వరసాల శ్రీను,కప్పల సుగుణాకర్, గొల్లపల్లి రత్నరాజు, కప్పల డేవిడ్ ఎన్నికైన్నారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## భూగర్భ జలాల మెరుగుదల కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

### తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పు గోదావరి జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా, సహేతుక విధానంలో ముందడుగు వేసేలా సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నీటిపారుదల, భూగర్భ జలాలు, డ్వామా శాఖల అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ వై. మేఘ స్వరూప్‌తో కలిసి ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా భూగర్భ జలాల పెంపుదల కోసం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి వాస్తవ పరిస్థితులను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. మట్టి తొలగింపు, కాలువల మరమ్మత్తులు, చెరువుల పునరుద్ధరణ, జలాశయాల పునరుద్ధరణ, పరివాహక ప్రాంతాల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు. జిల్లాలో 478 చెరువులకు సంబంధించిన వివరాలు అందగా, మిగిలిన 843 చెరువుల వివరాలను వారం రోజుల్లో సమర్పించాలన్నారు.

చెరువుల అభివృద్ధి, పొలమునకు గుంతలు, జల నిల్వ ట్యాంకులు, అడవి పరిసరాల శుభ్రత, మట్టి తొలగింపు వంటి అంశాలపై చెరువు వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, సమగ్ర నివేదికను డ్వామా , ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల బృందం అందించాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ వై. మేఘ స్వరూప్, నీటిపారుదల విభాగం అధికారి కె. గిరిధర్, భూగర్భ జలాల ఉప సంచాలకుడు వై. శ్రీనివాస్, దోమ ప్రాజెక్టు అధికారి నాగ మహేశ్వరరావు, హెడ్ వర్క్స్ ఈ ఈ శ్రీనివాస్, ఏలూరు మరియు రాజమండ్రి విభాగాల నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు

## పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



తగ్గించిన జీఎస్టీతో పేద మధ్యతరగతి వర్గాలకు కేంద్ర ప్రభుత్వం దసరా పండుగ బహుమతి ఇచ్చినట్లు అయిందని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బుసరాజపల్లిలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు మంత్రి నారా లోకేష్, ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి ఎస్.టి తో పేద,మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ దేశవ్యాప్తంగా తక్కువ ధరలు వర్తిస్తాయని అన్నారు. రోజు వారి ఉపయోగించే చాలా వస్తువులపై 0% లేదా 5% ఇప్పుడు ప్రధానంగా 2 పన్ను స్లాబ్లు మాత్రమే, 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా ఉన్నాయని వివరించారు. సమావేశం అనంతరం బుట్టాయగూడెంలో డోర్ టు డోర్ తిరుగుతూ జి.ఎస్.టి తగ్గటం వలన ప్రజలకు ఎంత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు జగ్గంపేట నియోజకవర్గం పరిశీలకుడు శీలం వెంకటేశ్వరావు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు పారేపల్లి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు సుంకవల్లి సాయి, అమరావరపు అశోక్,ములిశెట్టి నాగేశ్వరరావు,బొడ్డు కృష్ణ, పారేపల్లి నరేష్, స్టేట్ డైరెక్టర్స్ పెండ్యాల రమాదేవి, మడకం కన్నప్ప రాజు, జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని, ఆకుల అరుణ, ఎంపీటీసీ నాలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం

ప్రజాభూమి, బుట్టాయగూడెం



స్థానిక త్రిశక్తి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంలో కన్నుల పండువగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా మహోత్సవాల పదవరోజు బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని అవతారంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఉడతా ఉమామహేశ్వరరావు అమ్మవారిని మహిషాసుర మర్ధినిగా చేసిన విశేష అలంకరణ భక్తులను అలరించింది. ఆలయంలో అమ్మవారికి అర్చకులు పుష్పాలంకరణ, వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి జనగం భాస్కరరావు, సర్వవేణి దంపతులు నూతన వస్త్ర బహుకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయం సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజలు, దేవి స్తోత్ర పఠనం, లలితా సహస్రనామ పారాయణం జరిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు.

## శ్రీ శ్రీ శ్రీ మహిషాసుర మర్దిని గా పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో వేగి వెంకటేశ్వరరావు లలిత దంపతులు, జ్యోతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు , లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవి గా పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో పిన్నెమ్మనేని రమేష్ ధానేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పిల్లల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు , లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జీఎస్టీ తగ్గింపు పై సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై అవగాహన

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీరాము నాయక్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మండల కేంద్రంలో జీఎస్టీ తగ్గింపు, జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీరాము నాయక్,సహాయ సజ్జాలకులు లక్ష్మీ నాయక్,మండల వ్యవసాయ అధికారి ముస్తఫా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాము నాయక్, లక్ష్మానాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో జిఎస్టి తగ్గింపు వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగిందని తెలిపారు.అలాగే ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు,12 రకాల బయోపిక్టిసైడ్స్, పాల కాన్లు,డ్రిప్ ఇరిగేషన్,ఆక్వా పరికరాలపై గతంలో ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతము తగ్గించినట్లు వారు తెలిపారు.రోడ్లు ట్రాక్టర్ టైర్లు విడిభాగాలపై గతంలో ఉన్న 18 శాతం జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించినట్లు తెలిపారు.కావున రైతు సోదరులకు ఆర్థిక భారం పడకుండా మేలు జరుగుతుందని తెలియజేశారు. అనంతరం రైతు సోదరులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పంటను నమోదు చేసుకోవలసిన రైతులు ఈనెల 15వ తేదీ లోపల తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.అక్టోబర్ 15వ తారీకు లోపల పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, యంత్ర పరికర డీలర్లు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్‌సూపర్ జీఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 15 వేలు ఆదా అవుతుంది

### పెన్షన్లుస్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన తెదేపా ధర్మవరం అబ్జర్వర్ నాగేంద్ర కుమార్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తుందని ధర్మవరం నియోజకవర్గ తెదేపా పరిశీలకులు నాగేంద్ర కుమార్ అన్నారు. పెన్షన్లు పంపిణీలో భాగంగా ఆయన ధర్మవరం పట్టణం ఇందిరానగర్, పీఆర్టీ విధులలో పెన్షన్లు,స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు రాష్ట్ర ఏపీ సీడ్స్ డైరెక్టర్,రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య,పట్టణ తెదేపా అధ్యక్షుడు పరిసేసుధాకర్, మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు నాగూర్ హుస్సేన్, రామకృష్ణ,వార్డు నాయకులు ఉరుముల ఈశ్వరయ్య గుద్దిటి అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మరియు రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్,హుసేన్ మాట్లాడుతూ,గత వైసిపి ప్రభుత్వ 5 ఏళ్ల హయాంలో రాష్ట్రం ఇరవై ఏళ్లు వెనక్కి వెళ్లిందని వెనక్కి వెళ్లిన ఈ రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో దేశంలోనే మన రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో 4వ స్తానంలో నిలిపారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారని,కేంద్రం జీఎస్టీ తగ్గింపుతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నెలకు 15 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని వారు తెలిపారు.వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదని తమ రోత పత్రికలో గగ్గోలు పెడుతున్నారని వైసిపి నాయకులు ప్రజలకు వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి అడిగి తెలుసుకుంటే ఎన్డీఏ ప్రభుత్వం ఎన్ని సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తుందో వాళ్లకు జ్ఞానోదయం కలుగుతుందని తెదేపా నాయకులు ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా ధర్మవరం పట్టణంలో గల ఇందిరానగర్,పీఆర్టీ వీధులలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను,స్మార్ట్ రేషన్ కార్డులను తెదేపా నాయకులు పంపిణీ చేశారు.

## పండుగ పూట పస్తులే.....!!!

**-రెండు నెలలుగా అందని వేతనాలు**

**-దిక్కు తోచని స్థితిలో సమగ్ర శిక్షా అభియాన్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారతీయ హిందువులు జరుపుకునే ముఖ్య పండుగలో ఒకటి దసరా. ఇలాంటి పండుగ వేళ సమగ్ర శిక్షా అభియాన్ లో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెండు నెలలు నుంచి వేతనాలు అందకపోవడంతో పండుగ ఎలా జరుపుకోవాలో దిక్కు తోచని స్థితిలో ఉద్యోగులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతినెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించడంతోపాటు ఉద్యోగులందరికీ మెరుగైన పిఆర్ సి ఇస్తామని చెప్పడంతో పాటు పెండింగ్ బకాయిలు మొత్తం చెల్లిస్తామని గొప్పలు చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారేమో తెలియదు గాని ఇవ్వాల్సిన వేతనాలు సైతం నెలలు గడుస్తున్న ఇవ్వడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సమగ్ర శిక్షాలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ వేతనాలు అందక... పండుగను ఎలా చేసుకోవాలో తెలియక అయోమయంలో పడ్డారు.

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షాలో మండల విద్యాశాఖలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా 32 , ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్లు 32, మండల లెవెల్ అకౌంటెంట్స్ 13, భవిత కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఐ ఈ ఆర్ పి లు 64, ఫిజియోథెరపీలు 10, ఆయాలు 32, ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 175, కేజీబీవీలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది 820 మంది, జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది 10, ఇతర సిబ్బంది 409 మొత్తం 1565 మంది సమగ్ర శిక్షణలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. గత నెల ఎలాగూ వేతనాలు అందలేదు, ఈ నెల అయినా వేతనాలు అందుతాయని చివరి క్షణం వరకు ఉద్యోగులందరూ ఎదురుచూశారు. అయినప్పటికీ ఏ ఒక్కరికి సైతం వేతనాలు వారి ఖాతాలో జమ కాలేదు. పండుగ వేళ ఇంటిల్లిపాది ఆనందంగా ఎలా గడపాలో తెలియక వడ్డీలకు అప్పులు చేసి పండుగను జరుపుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఉద్యోగులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంగన్వాడీలది అదే పరిస్థితి** అంగన్వాడీలలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు ఆగస్టు నెల చెల్లించాల్సిన వేతనాలు సెప్టెంబర్ పూర్తి అయినప్పటికీ అందలేదు. ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులతో పాటు బంధువుల రాకతో ఇల్లు కళకళలాడుతున్నాయి. పిల్లలకు నూతన వస్త్రాలు కొనాలన్న, పిండి వంటలు చేయాలన్న చేతిలో చిల్లిగవ్వలేదని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెల్ ఫోన్లు వెనక్కి ఇవ్వడంతోనే ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయకుండా మాపై కక్ష కట్టిందని అంగన్వాడీలు వాపోతున్నారు. రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో ఇళ్లల్లో పండుగ కళ తప్పిందని అంగన్వాడీలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## తమ బాధను అసెంబ్లీలో విన్నవించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ని కలిసి కృతజ్ఞతలుబుధవారం తెలిపారు. ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాలకు చెందిన గిరిజనులు పెద్ద శంకర్ల పూడి తరలివచ్చి పార్టీ కార్యాలయంలో ఆమెను కలిసారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాలలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా నియోజకవర్గం లోని ఉప ప్రణాళికా ప్రాంతంలోని 58 గిరిజన గ్రామాలల్లోని ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. 58 గిరిజన గ్రామాలను ఐ టి డి ఏ లో కలపాలని, పెద మల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ గిరిజన గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి ఇంతకు ముందు ఏ ఎమ్మెల్యే కూడా మా సమస్యలను పట్టించుకోలేదని, మా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీకు ఎప్పటికి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసాం

## పింఛను పంపిణి చేసిన టీడిపి నాయకులు

### బూత్ కన్వీనర్ వెంకయ్య నాయుడు

ప్రజభూమిప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలో గూడూరు. నియోజకవర్గం శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తురాజా సూచనలు మేరకు ఆరూరు సచివాలయ పరిధిలో బూత్ కన్వీనర్ వెంకయ్య నాయుడు తన చేతులు మీదగా పెన్షన్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం తద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లను పంపిణీ చేసి వారికి అండగా నిలపడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూటమి వైపే ఉన్నారని పేదల పక్షాన నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఆరూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పెన్షన్ లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పెన్షన్ పొందిన ప్రతి లబ్దిదారులు కూటమి ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయుడు గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం సునీల్ ను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని వెంకయ్య నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారాహి దేవి గా శ్రీశక్తి చాముండేశ్వరి తల్లి కటాక్షం

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిరూరల్



తుమ్మలగుంట క్రాస్ రోడ్డు, యల్ఎస్ నగర్ కాలనీల శ్రీశక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి శ్రీవారాహి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రత్యేక అభిషేకం, అలంకారం, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు సుశీలమ్మ, విజయ్‌కుమార్, జి.జానకిరామయ్య, బాగ్యలక్ష్మి, మోహన్‌రెడ్డి, సరళ, డి.రాజేశ్వరి, నాగమ నాయుడు, సునీత, గార్ల దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి సారె తీసుకొచ్చే సంప్రదాయం ప్రకారం ఈసారి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవాయిద్యాలతో ఘనంగా సారె సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆర్. సుధారాణి దంపతులు, తిరుపతి మునిసిపల్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, తాతయగుంట గంగమ్మగుడి చైర్మన్ మహేష్ యాదవ్, ట్రస్ట్ బోర్డు సభ్యులు హాజరయ్యారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పూర్ణకుంభంతో అతిథులు, ఉభయదారులను ఘనంగా స్వాగతించారు. అతిథులు, ఉభయదారులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు, అమ్మవారి చీర, పోటోలు అందజేశారు. భక్తులకు అన్నదాన వసతులు, మరిన్ని ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాభూమిప్రతినిధి(సురేష్) - గుడూరు




గూడూరు పట్టణంలోని 22వ వార్డు రాణీపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా ఆయనే పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం పెన్షన్ మొత్తాన్ని ?3000 నుంచి ?4000 కు పెంచినట్లు తెలిపారు. అదనంగా మూడు నెలల బకాయి కలిపి ఒక్కసారిగా ?7000 రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని, వాహనమిత్ర కింద ఆటో/టాక్సీ డ్రైవర్లకు ?15,000 రూపాయలు జమ చేసే కార్యక్రమం అక్టోబర్ 4 నుండి ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, అమ్మవడి కింద తల్లులకు ఆర్థిక సాయం, అంగన్వాడీ, పంచాయతీ భవనాల నిర్మాణం, ఉపాధ్యాయ నియామకాల వంటి పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందని, పార్టీ కార్యకర్తలు ప్రతి నెల 1వ తేదీ ఉదయం లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పెన్షన్లు అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలోని అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలు అభివృద్ధిని పరిశీలించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని విశ్వసించాలని ఆయన కోరారు. నేడు(గురువారం) జరిగే ఆటో/టాక్సీ డ్రైవర్ల వాహనమిత్ర పథక లబ్ధి పంపిణీకి కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## పంచాయతీ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమల్లి ముత్తు రాజా

ప్రజభూమిప్రతినిధి(సుమన్) - చిట్టమూరు



చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ తమ జీవితాల్లో విజయాలు అందిపుచ్చుకోవాలని ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా ఆకాంక్షించారు. చెడుపై మంచి గెలిచిన పర్వదినం విజయదశమి అని, ప్రజలందరికీ నెలమల్లి ముత్తురాజా చిట్టమూరు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరిగాయని,ఆ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై పుష్కలంగా ఉండి, భక్తుల కోరికలు నెరవేరాలని ముత్తు రాజా ఆకాంక్షించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడుపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పరంజ్యోతి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, విజయదశమి స్ఫూర్తితో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని అమ్మవారిని వేడుకున్నట్లు నెలమల్లి ముత్తు రాజా తెలియజేశారు.

ప్రజాభూమి
గురువారం ,అక్టోబరు 02, 2025





## దసరా ...విజయవాడ దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున ప్రతి ఏటా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం సంప్రదాయం. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల మధ్య ఉన్న ఈ ఆధ్యాత్మిక బంధాన్ని ఈ అర్పణ చాటిచెబుతుంది.శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో టి. టి. డి దేవస్థాన తరుపున ఎక్స్-అఫీషియో సభ్యులు రామచంద్ర మోహన్, టీటీడీ సభ్యులు ఎన్. సదాశివ రావు తమ కుటుంబంతో కలిసి దుర్గమ్మ దేవాలయానికి చీర, పట్టు వస్త్రాలు సమర్పించారు.టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు సుచిత్ర యల్లా, ట్రస్ట్ సభ్యులు అనుగోలు రంగశ్రీ, తమ్మిశెట్టి జనక దేవి.. టీటీడీ ఉద్యోగులైన సూపరింటెండెంట్ సూర్యనారాయణ మరియు ఇతర సిబ్బందితో కలిసి దుర్గమ్మ గుడికి చీర, పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు.టి. టి. డి ఆధ్వ ర్యంలో పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి దుర్గమ్మకు సమర్పిస్తారు. విజయదశమికి ముందు వచ్చే శుభ దినాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ అలంకరణ కోసం సమర్పించిన పట్టుచీరను అమ్మవారు ధరించి భక్తులకు దర్శనమివ్వడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ సంద ర్భంగా, టీటీడీ అధికారులు అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారు.ఈ సంప్ర దాయం రెండు దేవస్థానాల మధ్య ఉన్న ధార్మిక బంధాన్ని ప్రతిబింబించడమే కాకుం డా, రెండు పుణ్యక్షేత్రాల భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ అర్పణ ద్వారా, తిరుమల శ్రీవారి దీవెనలు విజయ వాడ దుర్గమ్మ సన్నిధానంలో కూడా నిలిచి ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. దుర్గ గుడి తరపున ఈఓ శీనా నాయక్, కొత్త చైర్మన్ బొర్రా రాధాకృష్ణ టీటీడీ అధికారులకు ఆల య మర్యాదలు ఏర్పాటు చేసి, ఆశీర్వచనం చేయించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

సామాన్యులు, రుణ గ్రహీతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్రవ్య విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును ప్రస్తుతం ఉన్న 5.5 శాతంగానే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్య విధాన కమిటీ నిర్ణయాలను వెల్లడించారు. దీంతో ఇప్పట్లో గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్లు (ఈఎంఐలు) తగ్గే అవకాశం కనిపించడం లేదు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ 3శాతం పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ : పండుగల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యో గులకు చెల్లించే కరవు భత్యం (డీఏ)ను మరో మూడు శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమై నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై కేంద్ర కేబినెట్ త్వరలోనే తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన విడుదల చేయనుంది.ఈ పెంపునకు కేబినెట్ ఆమోద ముద్ర వేస్తే, మొత్తం డీఏ 55 శాతం నుంచి 58 శాతానికి చేరుకుంటుంది. ఈ ఏడాది డీఏను పెంచడం ఇది రెండోసారి కావడం గమనార్హం. మార్చి నెలలో ప్రభుత్వం ఇప్పటికే 2 శాతం డీఏను పెంచింది. తాజా పెంపు నిర్ణయాన్ని ఈ ఏడాది జులై 1 నుంచే వర్తింపజేయనున్నారు. దీంతో ఉద్యోగులకు మూడు నెలల బకాయిలు కూడా అందనున్నాయి. సాధారణంగా, వినియోగదారుల ధరల సూచీ (CPI) ఆధారంగా ప్రభుత్వం ఏటా రెండు సార్లు డీఏను సవరిస్తుంటుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుంచి ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు ఈ భత్యాన్ని అందిస్తారు. తాజా పెంపు వల్ల లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థికం గా లబ్ధి చేకూరనుంది. ఉదాహరణకు, రూ.60,000 ప్రాథమిక వేతనం (బేసిక్ పే) ఉన్న ఉద్యోగికి ప్రస్తుతం డీఏ రూపంలో రూ.33,000 అందు తుండగా, కొత్త పెంపు తర్వాత అది రూ.34,800కి పెరుగుతుంది.ఇదిలా ఉండగా, ఉద్యోగుల వేతన సవరణ కోసం ప్రభుత్వం 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కమిషన్ సిఫార్సుల మేరకు భవిష్యత్తులో జీతాలు, ఇతర అలవెన్సులపై స్పష్టత రానుంది. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చాక, ప్రస్తుత డీఏను బేసిక్ పేలో విలీనం చేసి సున్నాకు రీసెట్ చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.




## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

**నాలుగో రోజు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు,వివిధ మల్టీ నేషనల్ కంపెనీల సీఈవోలతో సమావేశం**

**సియోల్ తరహా విధానాలను ఏపీలో అమలుచేసేందుకు ఆసక్తి చూపిన మంత్రి నారాయణ**

**ఫ్యూచర్ సిటీస్ లో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీ వినియోగంపై అధ్యయనం**

దక్షిణ కొరియా/అమరావతి.. అమరావతితో పాటు రాష్ట్రంలో స్మార్ట్ సిటీల అభివృద్ధిలో సియోల్ తరహా విధానాలను అమలుచేసేలా మంత్రి నారాయణ ఆసక్తి కనబర్చారు.సుస్థిర నగరాల అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం కొరకు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు మంత్రి నారాయణ...మొదటి మూడు రోజులు ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో కలిసి దక్షిణ కొరియాలో పలు ప్రముఖ కంపెనీలను సందర్శించి ఆయా కంపెనీల సీఈవోలతో భేటీ అయ్యారు..అలాగే ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో జరిగిన పార్టనర్ షిప్ రోడ్ షోలో పాల్గొని పారిశ్రామికవేత్తలను ఏపీకి రావాల్సిందిగా ఆహ్వానించారు..బుధవారం ఉదయం సియోల్ సమీపంలోని కోయెక్స్ లో (COEX)జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో 2025 ను సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు తో కలిసి సందర్శించారు.వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్,సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ ఎక్స్ పో జరుగుతుంది..ఫ్యూచర్ సిటీస్ లో AI(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్),రోబోటిక్ టెక్నాలజీ థీమ్ తో జరుగుతున్న ఎక్స్ పోకు ప్రపంచ వ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖ కంపెనీలు,60,000 మంది హాజరయ్యారు...భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం,సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పోకు హాజరైన కంపెనీలు తమ టెక్నాలజీని ప్రదర్శించాయి.రోబోటిక్ టెక్నాలజీతో తయారుచేసిన వివిధ పరికరాలను మంత్రి నారాయణ పరిశీలించారు.నెక్స్ట్ జనరేషన్(తరువాతి తరం)హ్యూమనాయిడ్ రోబోట్ ల తయారీ,వినియోగంపై పలు కంపెనీలు ప్రదర్శనలు ఇచ్చాయి..

ఫ్యూచర్ సిటీస్ లో ఎదురయ్యే వాతావరణ మార్పులను తట్టుకునేలా అవసరమైన సాంకేతికను ఏఐ ద్వారా ఏ విధంగా అమలుచేయవచ్చనే దానిపై మంత్రి నారాయణకు ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు..ఏపీలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది..ఇదే ఎక్స్ పో లో సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్(chang jae - bok) తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు.ప్రపంచంలోని పలు పట్టణాల్లో సస్టైయినబుల్ సిటీస్ డెవలప్ మెంట్ లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు కలిసి పనిచేస్తుంది...ఆంధ్రప్రదేశ్ లోనూ పర్యావరణహితమైన సంపూర్ణ పట్టణాభివృద్ధికి ఏపీకి సహకరించాలని ఆ సంస్థ సీఈవోను కోరారు మంత్రి నారాయణ.మధ్యాహ్నం కున్హ్వా(KUN-HWA)ఇంజినీరింగ్ అండ్ కన్సల్టింగ్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ హాంగ్ క్యుంగ్ ప్యో( Hong Kyung Pyo),గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్ హోల్టింగ్స్(GTRH) ఛైర్మన్ ఫిలిప్ యున్ తో సమావేశమయ్యారు.స్మార్ట్ సిటీలు,వేస్ట్ టు ఎనర్జీ,గ్లోబల్ థీమ్ పార్క్ అభివృద్ధిపై చర్చించారు.కున్హ్వా ఇంజనీరింగ్ & కన్సల్టింగ్ కో., లిమిటెడ్ కొరియా యొక్క ప్రముఖ బహుళ జాతి సంస్థల్లో ఒకటి.టౌన్ ప్లానింగ్,ఇన్ఫ్రాస్ట్రక్చర్,ఎన్విరాన్ మెంటల్ సస్టైయినబులిటీ వంటి ప్రాజెక్ట్ ల్లో కీలక పాత్ర వహిస్తుంది..ఇప్పటివరకూ ఈసంస్థ పదివేల ప్రాజెక్ట్ లను పూర్తి చేసింది...50కి పైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.నీటి సరఫరా,సీవరేజి ట్రీట్ మెంట్,విద్యుత్,ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్,హైవేలు,విమానాశ్రయాలు, ట్రాన్స్ పోర్ట్,బ్రిడ్జిలు,రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి ప్రాజెక్ట్ లను ఈ సంస్థ చేపడుతుంది..ఏపీలో భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోనున్న అమరావతిలో ప్రాజెక్ట్ లు చేపట్టేందుకు కున్హ్వా సంస్థ ఆసక్తి కనబరిచింది.మరో సంస్థ గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్ హోల్టింగ్స్(GTRH) కూడా అమరావతికి వచ్చేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది..

టూరిజం,ఎంటర్ టైన్ మెంట్ రంగాల్లో ఈ సంస్థ అగ్రగామిగా ఉంది...వినోదభరితమైన పార్కులు,పర్యాటకులను ఆకర్షించేలా భారీ స్థాయిలో రిసార్టుల నిర్మాణం ఈ సంస్థ చేపడుతుంది..ఆ తర్వాత సియోల్ సమీపంలో ని పాంగ్యో లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను మంత్రి నారాయణ సందర్శించారు... పర్యావరణ హితంగా చెత్త నుంచి విద్యుత్ ను తయారుచేస్తున్న ఈ ప్లాంట్ లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు...సియోల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాలను ఇక్కడ 1000 డిగ్రీలకు పైగా వేడిలో తగులబెట్టడం ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు..ఇదే సమయంలో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా అత్యంత పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు..ఏపీలోనూ ఇప్పటికే రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు నిర్వహణలో ఉండగా...కొత్తగా మరో ఆరు ప్లాంట్ల ను ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వం...ఏపీలో మున్సిపాల్టీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా ముందుకెళ్తుంది...సియోల్ లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఏపీలో కొత్తగా నిర్మించే ప్లాంట్లలో వినియోగించే ఆలోచనలో ఉన్నారు మంత్రి నారాయణ.

